

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | గురువారం 23-01-2025 | సంపుటి - 21 | సంచిక -275 | రూ : 4 | పేజీలు: 8



## రెండు రోజుల్లో
# 10.09 లక్షల దరఖాస్తులు

- రెండో రోజు గ్రామసభలకు పలుచోట్ల మంత్రుల హాజరు

అక్కడక్కడా కొనసాగిన ఆందోళనలు

హైదరాబాద్, కరీంనగర్; నేలకొండపల్లి : నాలుగు ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం జరుగుతున్న గ్రామసభలు రెండో రోజు (బుధవారం) అక్కడక్కడా ఆందోళనలు మినహాయించి ప్రశాంతంగా ముగిశాయి. రెండోరోజు 3,608 గ్రామసభలు, 1055 వార్డు సభలు జరిగాయి. మంగళ, బుధవారాల్లో కలిపి ఇందిరమ్మ ఇళ్లు, రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులకు కొత్తగా 10,09,131 దరఖాస్తులు అందాయి. గురు, శుక్రవారాల్లో 12,914 గ్రామసభలు, 3,848 వార్డు సభలు నిర్వహించాల్సి ఉంది. మంగళ, బుధవారాల్లో కలిపి మొత్తం 60 శాతం గ్రామసభలు విజయవంతంగా ముగిశాయని అధికారులు

తరువాయి 2లో

## ఒకేరోజు
# రూ. 56,300 కోట్లు

- తెలంగాణకు రికార్డు స్థాయి పెట్టుబడులు
- ఇందులో సన్ పెట్రో కెమికల్స్‌దే రూ.45,500 కోట్లు
- పంప్డ్ స్టోరేజీ, సోలార్ పవర్ ప్రాజెక్టులు నెలకొల్పనున్న ఆ సంస్థ
- కంట్రోల్ ఎస్ రూ.10వేల కోట్లు
- జేఎస్‌డబ్ల్యూ రూ.800 కోట్లు
- యువతకు 10,800 ఉద్యోగాలు లభించే అవకాశాలు
- దావోస్ వేదికపై ప్రభుత్వంతో భారీ ఒప్పందాలు కుదుర్చుకున్న సంస్థలు



2లో

## హైకోర్టుకు నలుగురు
# అదనపు న్యాయమూర్తుల నియామకం

- సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సులకు రాష్ట్రపతి ఆమోదముద్ర
- శనివారం ప్రమాణస్వీకారం



హైదరాబాద్, ఢిల్లీ: తెలంగాణ హైకోర్టుకు కొత్తగా నలుగురు అదనపు న్యాయమూర్తులు నియమితులయ్యారు. న్యాయాధికారుల కోటా నుంచి రేణుకా యారా, నందికొండ నర్సింగ్‌రావు, ఇ.తిరుమలాదేవి, బి.ఆర్. మధుసూదన్‌రావులను హైకోర్టు న్యాయమూర్తులుగా నియమించాలని ఈ నెల 11న సీజేఐ జస్టిస్ సంజీవ్‌ఖన్నా నేతృత్వంలోని సుప్రీంకోర్టు కొలీజియం చేసిన సిఫార్సులకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము బుధవారం ఆమోదముద్ర వేసి నియామక ఉత్తర్వులు జారీచేశారు. ఈ విషయాన్ని కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ సామాజిక మాధ్యమం 'ఎక్స్' ద్వారా వెల్లడించారు. ప్రస్తుతం రేణుక యారా సిటీ సివిల్ కోర్టు చీఫ్ జడ్జిగా, నందికొండ నర్సింగ్‌రావు సిటీ స్మాల్ కాజెస్ కోర్టు చీఫ్ జడ్జిగా, ఇ.తిరుమలాదేవి హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్, విజిలెన్స్ రిజిస్ట్రార్‌గా, బి.ఆర్.మధుసూదన్‌రావు హైకోర్టు రిజిస్ట్రార్ (పరిపాలన)గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్‌పాల్.. కొత్తగా నియమితులైన అదనపు న్యాయమూర్తులతో శనివారం ఉదయం హైకోర్టులో ప్రమాణస్వీకారం చేయించనున్నారు. 42 మంది న్యాయమూర్తులు ఉండాల్సిన తెలంగాణ హైకోర్టులో ప్రస్తుతం 26 మంది సేవలందిస్తున్నారు. ఈ నలుగురి నియామకంతో ఆ సంఖ్య 30కి చేరనుంది.

## విద్యుత్ ఇంజినీర్ల సమస్యలు పరిష్కరిస్తాం : భట్టి

హైదరాబాద్: విద్యుత్తు ఇంజినీర్లు ఎదుర్కొంటున్న సమస్యలను సానుకూలంగా పరిశీలించి పరిష్కరిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. బుధవారం ప్రజాభవన్‌లో తెలంగాణ విద్యుత్ ఇంజినీర్ల సంఘం నూతన సంవత్సరం డైరీని ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం

తరువాయి 2లో






# వారసత్వం ఓ మిథ్య

- లోకేశ్‌కు వ్యాపారం అయితే తేలిక
- కానీ సేవ చేయాలనే రాజకీయాల్లోకి వచ్చారు
- అవకాశాలు అందిపుచ్చుకున్నవారే ఏ రంగంలో అయినా రాణిస్తారు
- దేశానికి నాలుగోసారీ మోదీయే ప్రధాని
- కేంద్రమంత్రి కావాలనే ఉద్దేశం నాకు లేదు
- దావోస్‌లో మీడియాతో సీఎం చంద్రబాబు

అమరావతి: వ్యాపారం, సినిమాలు, రాజకీయం, కుటుంబం.. ఏ రంగమైనా వారసత్వం అనేది మిథ్య అని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. సీఎం, పార్టీ అధినేతగా లోకేశ్ వారసత్వంపై విలేకర్లు అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.. 'చుట్టూ

తరువాయి 2లో





## మహా కుంభమేళా స్పేస్ వ్యూ చిత్రాలను
# విడుదల చేసిన ఇస్రో

ప్రయాగ్‌రాజ్: ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళా (Kumbh Mela 2025)తో ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ కళకళలాడుతోంది. జనవరి 13న మొదలై ఫిబ్రవరి 26 వరకు జరగనున్న ఈ కార్యక్రమంలో 40కోట్ల మందికిపైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించనున్నారని అంచనా. ఈ కుంభమేళాకు సంబంధించిన స్పేస్ వ్యూ చిత్రాలను ఇస్రో విడుదల చేసింది. అక్కడ మౌలిక సదుపాయాల కల్పన ఎలా జరిగిందో హైదరాబాద్‌లోని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ సేకరించిన చిత్రాల్లో వెల్లడవుతోంది. తాత్కాలికంగా నిర్మించిన టెంట్ హౌస్‌లు, తేలియాడే వంతెనల ఏర్పాటుతో గత కొద్దినెలలకు ఇప్పటికీ మధ్య తేడా స్పష్టమవుతోంది. ప్రయాగ్‌రాజ్‌లో ఏర్పాటు చేసిన శివాలయ పార్క్ కూడా ఆ దృశ్యాల్లో కనిపించింది.

తరువాయి 2లో

## దేశంలో...
# 99.1 కోట్ల మంది ఓటర్లు

దిల్లీ: దేశంలో ఓటర్ల సంఖ్య 99.1 కోట్లకు చేరుకుంది. ఇది త్వరలోనే 100 కోట్లకు చేరుకోనుంది. దీంతో బిలియన్ ఓటర్లున్న దేశంగా భారత్ రికార్డు సృష్టించనుంది. ఈ నెల 25వ తేదీన జాతీయ ఓటరు దినోత్సవం నేపథ్యంలో బుధవారం ఎన్నికల సంఘం ఓటర్ల వివరాలను వెల్లడించింది. గత ఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల సందర్భంగా 96.88 కోట్ల మంది ఓటర్లుగా నమోదయ్యారు. ఆ సంఖ్య ఈ ఏడాదికి వచ్చే సరికి భారీగా పెరిగింది. మొత్తం ఓటర్లలో 21.7 కోట్ల మంది 18-29 ఏళ్ల మధ్య వయసున్న యువత ఉన్నారు. 2024తో పోలిస్తే 2025లో స్త్రీ, పురుష ఓటర్ల నిష్పత్తిలో తేడా కూడా తగ్గిపోయింది. 24లో ప్రతి వెయ్యిమంది పురుష ఓటర్లకు 948 మంది మహిళలుండగా.. 25 నాటికి అది 954కు పెరిగింది. మహిళా ఓటర్ల సంఖ్య 48 కోట్లకు చేరుకుంది.



# రష్యా, చైనాలపై ట్రంప్ ఒత్తిడి

- ఉక్రెయిన్‌పై చర్చలకు రాకుంటే మరిన్ని ఆంక్షలకు సిద్ధమని స్పష్టీకరణ
- 1 నుంచి డ్రాగన్‌పై 10% సుంకం విధించే యోచన



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్.. రష్యా, చైనాలపై ఒత్తిడి పెంచారు. రష్యా అధ్యక్షుడితో చర్చలకు తాను సిద్ధంగా ఉన్నానని, ఒకవేళ ఆయన రాకుంటే మరిన్ని ఆంక్షలను విధిస్తానని తేల్చి చెప్పారు. మరోవైపు చైనాపై 10శాతం సుంకాలను ఫిబ్రవరి 1వ తేదీ నుంచి విధించాలని

తరువాయి 2లో

# ఒకేరోజు రూ. 56,300 కోట్లు

(మొదటిపేజీ తరువాయి)

దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో తెలంగాణ మరో కొత్త రికార్డు నమోదు చేసింది. గతంలో ఎన్నడూ లేనంతగా ఒకేరోజు భారీ పెట్టుబడులను సమీకరించింది. బుధవారం ముఖ్యంగా మూడు కంపెనీల ద్వారా రాష్ట్రానికి రూ.56,300 కోట్ల పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు కుదిరాయి. వీటి ద్వారా తెలంగాణ యువతకు సుమారు 10,800 ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. దేశంలో ఇంధన రంగంలో పేరొందిన 'సన్ పెట్రో కెమికల్స్' సంస్థ రాష్ట్రంలో రూ.45,500 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం చేసుకుంది. రాష్ట్రంలో భారీ పంప్డ్ స్టోరేజీ, సోలార్ విద్యుత్తు ప్రాజెక్టులను ఏర్పాటు చేయనున్నట్లు సంస్థ ప్రకటించింది. అందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. నాగర్‌కర్నూల్, మంచిర్యాల, ములుగు జిల్లాల్లో మూడు చోట్ల పంప్డ్ స్టోరేజీ హైడ్రో పవర్ ప్రాజెక్టులను నెలకొల్పనుంది. ఈ మూడు ప్రాజెక్టుల మొత్తం ఇంధన సామర్థ్యం 3,400 మెగావాట్లు. వీటికి 5,440 మెగావాట్ల సామర్థ్యముండే సోలార్ విద్యుత్తు ప్లాంట్లను అనుసంధానం చేస్తుంది. ఈ ప్రాజెక్టుల నిర్మాణ దశలోనే దాదాపు 7,000 ఉద్యోగాలు లభిస్తాయి.

ఇప్పటివరకు దావోస్ వేదికపై తెలంగాణ ప్రభుత్వం చేసుకున్న భారీ ఒప్పందం ఇదే. సన్ పెట్రో కెమికల్స్ ఎండీ దిలీప్ సాంఘ్వీతో బుధవారం ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఈ ఒప్పందంపై కీలక చర్చలు జరిపారు. పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, పెట్టుబడుల ప్రచార శాఖ ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి సమక్షంలో ఎంవోయూపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. "భవిష్యత్తు ఇంధన అవసరాల దృష్ట్యా క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీకి మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోంది. హరిత ఇంధన ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణను అగ్రగామిగా నిలబెట్టేందుకు ప్రయత్నిస్తున్నాం. సన్ పెట్రో కెమికల్స్ భాగస్వామ్యంతో భవిష్యత్తులో డిమాండ్‌కు అనుగుణంగా ఇంధన వనరులు సమకూరుతాయని ఆశిస్తున్నా. ఈ ఒప్పందంతో రాష్ట్రంలో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలతో పాటు నాగర్‌కర్నూల్, మంచిర్యాల, ములుగు జిల్లాలు పారిశ్రామికంగా వృద్ధి చెందుతాయి" అని ముఖ్యమంత్రి తెలిపారు. తమ ప్రభుత్వం జరిపిన సంప్రదింపులు, చర్చలు ఫలించాయని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత ఇంత భారీ పెట్టుబడుల ఒప్పందం సాధించటం ఆనందంగా ఉందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. తాము చేపట్టబోయే ప్రాజెక్టు తెలంగాణలోనే కాకుండా దేశంలోనే అత్యంత ప్రభావవంతంగా ఉంటుందని సన్ పెట్రో కెమికల్స్ మేనేజింగ్ డైరెక్టర్ దిలీప్ సాంఘ్వీ ధీమా వ్యక్తం చేశారు. గ్రీన్ ఎనర్జీ రంగంలో అందరి దృష్టిని ఆకర్షిస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో తెలంగాణ... పెట్టుబడులకు గమ్యస్థానంగా మారిందని, రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకోవటం గర్వంగా ఉందని తెలిపారు.

*** ఏఐ డేటా సెంటర్ క్లస్టర్‌తో 3,600 మందికి ఉద్యోగాలు**

తెలంగాణలో మరో అత్యాధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) డేటా సెంటర్ క్లస్టర్ అందుబాటులోకి రానుంది. రూ.10వేల కోట్లతో దీనిని నెలకొల్పేందుకు కంట్రోల్ ఎస్ డేటా సెంటర్స్ లిమిటెడ్ దావోస్‌లో రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. ఈ కంపెనీ 400 మెగావాట్ల సామర్థ్యంతో ఈ డేటా సెంటర్ నెలకొల్పుతుంది. ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 3,600 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. ఈ సమావేశం అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో డిజిటల్ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో ఈ డేటా సెంటర్ ఏర్పాటు మరో మైలురాయిగా నిలుస్తుంది. ఐటీ సేవల సామర్థ్యం పెరుగుతుంది. ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి' అని తెలిపారు. డేటా సెంటర్ల ఏర్పాటుతో తెలంగాణలో ఐటీ సేవల ప్రమాణాలు మరింత వృద్ధి సాధిస్తాయని కంట్రోల్ ఎస్ సీఈవో శ్రీధర్ పిన్నపురెడ్డి అన్నారు.

*** మానవ రహిత ఏరియల్ సిస్టమ్స్ తయారీ యూనిట్**

రాష్ట్రంలో మానవ రహిత ఏరియల్ సిస్టమ్స్ తయారీ యూనిట్ స్థాపించనున్నట్లు జేఎస్‌డబ్ల్యూ సంస్థ ప్రకటించింది. అమెరికాకు చెందిన డిఫెన్స్ టెక్నాలజీ సంస్థ అనుబంధంతో ఈ యూనిట్ నెలకొల్పనుంది. దాదాపు రూ.800 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీనికి సంబంధించి దావోస్‌లో జేఎస్‌డబ్ల్యూ డిఫెన్స్ అనుబంధ సంస్థ అయిన జేఎస్‌డబ్ల్యూ యూఏవీ లిమిటెడ్ బుధవారం రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. దాదాపు 200 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. రక్షణ రంగంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు.. తెలంగాణ అభివృద్ధిలో ఈ ప్రాజెక్టు క్రియాశీలంగా మారనుంది. ఈ ఒప్పందం రక్షణ రంగంలో సరికొత్త ట్రెండ్ సృష్టిస్తుందని మంత్రి శ్రీధర్‌బాబు అభిప్రాయపడ్డారు. జేఎస్‌డబ్ల్యూ ఎండీ పార్థ్ జిందాల్ ఇందులో పాల్గొన్నారు.

# రెండు రోజుల్లో 10.09 లక్షల దరఖాస్తులు

(మొదటిపేజీ తరువాయి)

వెల్లడించారు. జనవరి 26న ఈ నాలుగు పథకాలను ప్రారంభించనుండడంతో గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తుల పరిశీలనతో పాటు లబ్ధిదారుల ఎంపికపై అధికారులు దృష్టిసారిస్తున్నారు. రెండో రోజు జరిగిన గ్రామసభల్లో పలువురు మంత్రులు పాల్గొన్నారు. ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలోని పలు గ్రామసభల్లో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని భూత్పూర్ మండలం కప్పెటలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పాల్గొన్నారు. పలు నియోజకవర్గాల్లో స్థానిక ఎమ్మెల్యేలు గ్రామసభలకు హాజరయ్యారు.

**పలుచోట్ల నిరసనలు...**

* ఖమ్మం జిల్లా కూసుమంచిలో అర్హులను గుర్తించలేదని, అనర్హుల పేర్లు జాబితాలో వచ్చాయని.. అధికారులు బయటకు వెళ్లకుండా గ్రామస్థులు అడ్డుకున్నారు. నేలకొండపల్లి మండలం బోదులబండలో జాబితాలో అర్హుల పేర్లు లేవని స్థానిక నాయకులు ఆందోళనకు దిగారు. చింతకాని మండలం నాగలిగొండకు చెందిన పామర్తి శ్రీను ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని టవర్ ఎక్కి నిరసన తెలిపారు. ఖమ్మం, కారేపల్లి, జూలూరుపాడు, అన్నపురెడ్డిపల్లి మండలాల్లోని పలు పంచాయతీల్లో జాబితాలపై నిరసనలు వ్యక్తం అయ్యాయి.

* ఉమ్మడి నల్గొండ జిల్లాలోని దేవరకొండ, నాగార్జునసాగర్, తిరుమలగిరి, గుర్రంపోడు, నకిరేకల్ మండలాల్లో అక్కడక్కడా జాబితాల్లో అనర్హుల పేర్లు ఉన్నాయని స్థానికులు ఆందోళనలకు దిగారు.

* ఉమ్మడి మహబూబ్‌నగర్‌లోని నాగర్‌కర్నూల్ జిల్లా బల్మూర్ మండలం చెన్నారంలో గ్రామసభ విధులకు హాజరుకావడం లేదని ఆ గ్రామ కార్యదర్శిని కలెక్టర్ సస్పెండ్ చేశారు.

* నిజామాబాద్ జిల్లాలో నుడా మాజీ ఛైర్మన్ భార్య పేరును ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో చేర్చడంపై అభ్యంతరం వ్యక్తమైంది.

* ఉమ్మడి వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం నల్లబెల్లిలో కాంగ్రెస్ పార్టీ వారి పేర్లు జాబితాలో పెట్టారని భారాస నేతలు నిరసన తెలిపారు.

* ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని తలమడుగు మండలంలోని సుంకిడి, రుయ్యాడి గ్రామసభల్లో కాంగ్రెస్, భారాస నేతల మధ్య గొడవ జరగడంతో గందరగోళంగా మారాయి.

పదేళ్లు అధికారంలో ఉన్న భారాస *

* 40 వేల రేషన్‌కార్డులే ఇచ్చిందని.. తాము ఏడాదిలోనే కొత్తగా 40 లక్షల కార్డులు అందించనున్నామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు. బుధవారం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట, గంగాధర మండలం నారాయణపూర్, రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి, జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం జైన గ్రామసభల్లో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. రేషన్‌కార్డుల మంజూరుకు.. గ్రామసభల్లో వెల్లడించిన జాబితాలో పేరులేని వారు ఆందోళన చెందొద్దని, అర్హులకు తప్పకుండా అందజేస్తామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అదనంగా రూ.లక్ష ఇస్తామని వెల్లడించారు. నారాయణపూర్ ప్రాజెక్టును ఏడాది లోపు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ విప్‌లు ఆదిశ్రీనివాస్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం పాల్గొన్నారు. రేషన్‌కార్డులకు దరఖాస్తుల స్వీకరణ నిరంతరం కొనసాగుతుందని ఉత్తమ్ తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులతో బుధవారం ఆయన జూమ్ ద్వారా సమీక్ష నిర్వహించారు. గ్రామసభలు, రేషన్‌కార్డుల దరఖాస్తుల స్వీకరణ అంశాలపై చర్చించారు.

# విద్యుత్ ఇంజినీర్ల సమస్యలు పరిష్కరిస్తాం: భట్టి

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్ర అధ్యక్షుడు నెహ్రూ, ప్రధాన కార్యదర్శి భాస్కర్‌తోపాటు రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలపై ఇంజినీర్లు భట్టికి వినతిపత్రం సమర్పించారు. 19992004 మధ్యకాలంలో ఉద్యోగాల్లో చేరిన ఇంజినీర్లు, ఇతర విద్యుత్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా జీపీఎఫ్, పింఛన్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పాల్వంచ, రామగుండంలలో జెన్‌కో ఆధ్వర్యంలోనే 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రాలు నిర్మించాలని కోరారు. ఈ అంశాలపై ఉప ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు సంఘం నేతలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బాలరాజు, మోహన్‌రావు, డి.శ్రీనివాస్, పాండ్యా, మధుకృష్ణ, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అర్హులైన అందరికీ వస్తాయి

*** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి**

కుత్బుల్లాపూర్ , (ప్రజాస్ఫూర్తి) : ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అర్హులైన అందరికీ వస్తాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన వార్డు సభలో (11వ డివిజన్ , రాజీవ్ గాంధీ నగర్) లో బుధవారం ఆయనతో పాటు ఎన్.ఎం.సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి లు పాల్గొని ప్రజల సమస్యలు తెలుసుకొని మీకు మేమున్నాం ఇది ప్రజా ప్రభుత్వం ఇప్పటివరకు రాని వారికి అందరికీ వచ్చేంతవరకు మళ్లీ మళ్లీ ఇదే ప్రక్రియ జరుగుతూనే ఉంటుందన్నారు. 15 సంవత్సరాలు గా మీరు పడిన బాధలు మీ నుండి తొలగిపోతాయి ప్రభుత్వం నుండి రావాల్సినవన్నీ వస్తాయన్నారు. వచ్చేంతవరకు పోరాడుదాం ఎందుకంటే ఇది ప్రజా ప్రభుత్వం కాబట్టి అని భరోసా ఇచ్చారు. ఈ



కార్యక్రమంలో సీనియర్ లీడర్ నగేష్ చారి, 11వ డివిజన్ అధ్యక్షులు ఏలూరి సత్య (నాని), 12వ డివిజన్ అధ్యక్షులు కృష్ణమరాజు, 14వ డివిజన్ అధ్యక్షులు ఎం శ్రీనివాసరావు, పంగా శ్రీనివాస్ రావు, వర్మ రాజు, ఎర్రోళ్ల విష్ణు, సాయిరాజ్, శ్రీనివాస్ గౌడ్, విజయ్ కుమార్, ఫరీద్, షకీల్, అలీ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# హౌసింగ్ బోర్డ్ స్థలాల వేలం పాట పారదర్శకంగా నిర్వహించాలి

*** కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్**



కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి) : ఈ నెల 24న జరిగే హౌసింగ్ బోర్డ్ స్థలాల వేలం పాట పారదర్శకంగా నిర్వహించాలని జనసేన నాయకుడు, కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హౌసింగ్ బోర్డ్ అధికారులు బడులు , గుడులు , క్రీడా , ఆస్పటల్ ,పాఠశాల స్థలాలు వేలం పాటలో విక్రయిస్తామంటే అడ్డుకోక తప్పదన్నారు. హౌసింగ్ బోర్డ్ అధికారులు 10 శాతం స్థలాలని పారదర్శకంగా ప్రజలకు చూపించి అప్పగించాల్సిందేనన్నారు. ప్రతి పేస్ లో ఆ ఫేస్ కు సంబంధించిన లేఅవుట్ ని డిస్ప్లే లో పెట్టాలన్నారు. వేలం పాటలో స్థలాలను పాడుకునే వారికి హెచ్చరిక పారదర్శకంగా లేని స్థలాలు వేలం పాటలో కొనుగోలు చేసినచో ఒక ఇటుక కూడా పెట్టనీయం ఇది గమనించాలన్నారు. హౌసింగ్ బోర్డ్ అధికారులు నియమ నిబంధనలు పాటించకుండా స్థలాలను విక్రయిస్తుంటే ప్రజల తరపున పోరాడడానికి , వేలం పాట అడ్డుకోవడానికి సిద్ధం కావాలని జన శ్రేణులకు సూచనలు చేశారు..

# వారసత్వం ఓ మిథ్య

(మొదటిపేజీ తరువాయి)

ఉన్న పరిస్థితుల వల్ల అవకాశాలు వస్తుంటాయి. ఎవరైనా వాటిని అందిపుచ్చుకుంటేనే రాణించగలరు. నేనెప్పుడూ జీవనోపాధి కోసం రాజకీయాలపై ఆధారపడలేదు. 33 ఏళ్ల క్రితం కుటుంబవ్యాపారం ప్రారంభించాం. ఆ వ్యాపారం అయితే లోకేశ్‌కు చాలా తేలికైన పని.. కానీ ఆయన ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనతో రాజకీయాల్లోకి వచ్చారు. అందులో సంతృప్తి పొందుతున్నారు. ఇందులో వారసత్వమంటూ ఏమీ లేదు' అని వివరించారు. దావోస్ పర్యటనలో భాగంగా 'ఇండియా టుడే', 'బ్లూమ్‌బర్గ్'కు ఇచ్చిన ఇంటర్వ్యూల్లో చంద్రబాబు పలు అంశాలపై మాట్లాడారు. విలేకర్లు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలిచ్చారు.

**రాజకీయ కక్షసాధింపు ఉండదు**

వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణ చేసి చట్టపరంగానే చర్యలు తీసుకుంటాం. రాజకీయ కక్షసాధింపు చర్యలేవీ ఉండవు. ఎవరు తప్పు చేసినా, అవినీతికి పాల్పడినా చట్టపరంగానే వ్యవహరిస్తాం. జగన్‌పై ఇప్పుడే కాదు, గతంలోనూ కేసులు ఉన్నాయి.

**సుస్థిర ప్రభుత్వంతోనే అభివృద్ధి**

గుజరాత్‌లో ఐదుసార్లు వరుసగా భాజపా గెలిచింది. దీంతో అభివృద్ధి, సంక్షేమం పెద్దఎత్తున జరిగింది. నరేంద్ర మోదీ మూడోసారి ప్రధాని అయ్యారు. నాలుగోసారి కూడా ఆయనే ప్రధాని అవుతారు. సుస్థిర ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రజలకు చెబుతున్నా. వారు వాస్తవాలు తెలుసుకున్నారు. గత ఎన్నికల్లో 93% స్ట్రైక్‌రేట్‌తో ఎన్నడూలేని విజయం అందించారు. ఆ స్ఫూర్తితోనే ఇప్పుడు మేం రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలను ఒప్పిస్తున్నాం.

**విలువలే ప్రధానం**

వనరులను పెద్దఎత్తున లూటీ చేసి డబ్బు సంపాదించడం దేశాభివృద్ధికే విఘాతం. రాజకీయాలైనా, వ్యక్తిగత జీవితంలోనైనా విలువలు ఉండాలి. భారత ప్రజలు ప్రపంచవ్యాప్తంగా అందరి ఆమోదం పొందుతున్నారంటే మనకున్న విలువలే కారణం.. అని చంద్రబాబు చెప్పారు.

**ఎవరైనా ఒక్కసారే మోసం చేయగలరు**

మళ్లీ జగన్ అధికారంలోకి వస్తే అనే ప్రశ్నకు 'ఎవరైనా ప్రజల్ని ఒకసారి మాత్రమే మోసం చేయగలరు.. ఎప్పుడూ కాదు' అనిచంద్రబాబు జవాబిచ్చారు. గత ప్రభుత్వంలో జరిగిన అదానీ విద్యుత్తు కాంట్రాక్టులపై చర్యలు తీసుకుంటారా? అని ప్రశ్నించగా.. 'అది యూఎస్‌లో కోర్టులో పెండింగ్‌లో ఉంది. కచ్చితమైన సమాచారం ఉంటే చర్యలు తీసుకుంటాం' అని చెప్పారు.

**రైలు ప్రమాద ఘటనపై సీఎం దిగ్భ్రాంతి**

ఈనాడు డిజిటల్, అమరావతి: మహారాష్ట్రలో జరిగిన రైలు ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని బుధవారం 'ఎక్స్' వేదికగా ఆకాంక్షించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**ఏపీ పునర్నిర్మాణమే మా ధ్యేయం**

కేంద్రమంత్రి కావాలనే ఉద్దేశం నాకు లేదు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఎంతో విధ్వంసం జరిగింది. ప్రజలు ఎన్డీయే ప్రభుత్వంపై నమ్మకం పెట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణమే కూటమి ప్రభుత్వ ధ్యేయం. దానికి కేంద్రం ఎంతో సాయం చేస్తోంది.

**15% వృద్ధి లక్ష్యం**

అమెరికన్లందరికీ స్వర్ణయుగమని అధ్యక్షుడు ట్రంప్ నిన్ననే చెప్పారు. మేం 15% వృద్ధి సాధనే లక్ష్యంగా 2047 స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ రూపొందించుకున్నాం. అప్పటికల్లా 45 వేల డాలర్ల తలసరి ఆదాయం సాధించాలనేది లక్ష్యం.

# మహా కుంభమేళా స్పేస్ వ్యూ చిత్రాలను విడుదల చేసిన ఇస్రో

(మొదటిపేజీ తరువాయి)

2024 ఏప్రిల్ 6వ తేదీ ఫొటోలో ఆ ప్రాంతమంతా ఖాళీగా కనిపించగా.. 2024డిసెంబర్ 22, 2025 జనవరి 10 చిత్రాల్లో వివిధ మౌలిక సదుపాయాలతో పాటు అక్కడి శివాలయ పార్క్ కూడా దర్శనమిచ్చింది. భారతదేశం మ్యాప్‌లా అది కనిపించింది. ఇదిలా ఉంటే.. 45 రోజుల పాటు సాగే ఈ మేళా ద్వారా రాష్ట్ర ఆర్థికవ్యవస్థకు రూ.2 లక్షల కోట్ల మేర ఆదాయం సమకూరనుందని వ్యాపార వర్గాలు అంచనా వేస్తున్నాయి. అలాగే 12 లక్షల మందికి తాత్కాలిక ఉపాధి కూడా లభిస్తుందని తెలిపాయి. 10,000 ఎకరాల్లో కుంభమేళాకు ఏర్పాట్లు జరిగాయని, ఏ సమయంలోనైనా 50 లక్షల మంది నుంచి కోటి మంది పుణ్యస్నానాలు చేసేలా సౌకర్యాలను కల్పించామని సీఎం యోగి ఆదిత్యనాథ్ ఇప్పటికే వెల్లడించారు.

# రష్యా, చైనాలపై ట్రంప్ ఒత్తిడి

(మొదటిపేజీ తరువాయి)




భావిస్తున్నానని స్పష్టం చేశారు. వీటితోపాటు యావజ్జీవ శిక్ష పడ్డ సిల్క్ రోడ్డు వెబ్‌సైట్ సృష్టికర్త రాస్ ఉల్‌బ్రైట్‌కు క్షమాభిక్ష పెట్టారు. మంగళవారం ఆయన శ్వేతసౌధంలో మీడియాతో మాట్లాడారు. ఉక్రెయిన్‌పై చర్చలకు రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ఎప్పుడైనా సమావేశానికి తాను సిద్ధంగా ఉన్నానని ట్రంప్ మంగళవారం ప్రకటించారు. అదే సమయంలో పుతిన్ చర్చలకు రాకుంటే మరిన్ని ఆంక్షలను విధిస్తానని స్పష్టం చేశారు. 'నేను అధ్యక్షుడిగా ఉండి ఉంటే రష్యా, ఉక్రెయిన్ యుద్ధం జరిగేదే కాదు. ఉక్రెయిన్‌లోకి రష్యా ప్రవేశించేదే కాదు. నాకు పుతిన్‌తో సరైన అవగాహన ఉంది. బైడెన్‌ను పుతిన్ గౌరవించలేదు. యుద్ధంలో లక్షల మంది చనిపోయారు. ఇది దారుణమైన పరిస్థితి. భారీగా సైనికులు, ప్రజలు మరణించారు. నగరాలు విధ్వంస శిథిలాలుగా మిగిలిపోయాయి. మరణాలపై ప్రభుత్వాలు కచ్చితమైన వివరాలను ఇవ్వలేకపోవడంవల్లనేమో మీడియాలో సరైన లెక్కలు రాలేదు. ఉక్రెయిన్‌కు ఆయుధాలివ్వడంపై సమీక్ష జరుపుతా. జెలెన్‌స్కీతో మాట్లాడుతున్నా. ఆయన శాంతిని కోరుకుంటున్నారు. పుతిన్‌తోనూ త్వరలో మాట్లాడతా' అని ట్రంప్ పేర్కొన్నారు. ప్రాణాంతక డ్రగ్ ఫెంటానిల్ ఎగుమతులను అడ్డుకునేందుకు చైనాపై ఫిబ్రవరి 1నుంచి 10శాతం సుంకాలను విధించాలని యోచిస్తున్నట్లు ట్రంప్ తెలిపారు. 'ఫెంటానిల్ డ్రగ్‌ను చైనా వివిధ మార్గాల్లో మెక్సికో, కెనడాలకు తరలిస్తోందన్నది వాస్తవం. దాని ఆధారంగానే ఆ దేశంపై 10శాతం అదనపు సుంకాలు విధించే అంశాన్ని పరిశీలిస్తున్నాం' అని పేర్కొన్నారు. దీనిపై చైనా స్పందించింది. జాతీయ ప్రయోజనాలను తమ దేశం కాపాడుకోగలదని పేర్కొంది.

# జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కోసం కృషి చేస్తాం

## * మేడిపల్లి ప్రెస్ క్లబ్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి సీతక్క

**మేడిపల్లి, (ప్రజాస్ఫూర్తి) :**
తెలంగాణ రాష్ట్రములోని జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కోసం కృషి చేస్తామని రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని దేవి కన్వెన్షన్ హాల్ లో జరిగిన మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అమే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రములో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇండ్లకు ప్రజాపాలన వచ్చాకా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. సమాజంలో నాలుగో స్థంభమైన మీడియాకు మా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.జర్నలిస్టుల ఆరోగ్య భద్రత గురించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశానికి ప్రెస్ అధ్యక్షుడు కల్యూకరి ఎల్లయ్య అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి,టీయూడబ్ల్యుజే ఐజేయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శు గడ్డమిది బాల్ రాజు గౌడ్, డీ.వెంకట్ రాం రెడ్డి, బోడుప్పల్, పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్లు తోటకూర అజయ్ యాదవ్, అమర్ సింగ్,జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్ర రెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్,ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి చిర్ర శ్రీధర్ రెడ్డి,కార్పొరేటర్లు, క్లబ్ కార్యవర్గ సభ్యులు,వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.









## సీపీఎం తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలి

*** సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కీలు కానీ లక్ష్మణ్**




కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే సీపీఎం తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ అన్నారు. బుధవారం సూరారం డివిజన్ షాపూర్ నగర్ లో పార్టీ కార్యాలయం దగ్గర సిపిఎం రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ ను ఆయన పాల్గొని అవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ సిపిఎం ప్రజా కార్మిక పేదల సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో పేదల ఇల్లు ఇళ్ల స్థలాల కోసం అర్హులైన వాళ్ళ పెన్షన్ల కోసం, కార్మిక హక్కులు కార్మిక చట్టాలు రక్షణకై ఉద్యమాలు కొనసాగిస్తుందని అన్నారు. సిపిఐఎం జాతీయ గుర్తింపు కలిగి నిరంతరం పేదలు కార్మికుల ఉద్యోగుల కష్టజీవుల హక్కుల కోసం పోరాడుతూ ప్రజాస్వామ్యం లౌకిక విధానం సామాజిక న్యాయం కోసం అంకిత భావంతో ఉద్యమిస్తూ ఎన్నికల సమయంలో అధికారం కోసం ఉచిత వాగ్దానాలు చేస్తూ గెలిచాక ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేక ప్రభుత్వాలు మారినప్పుడల్లా ప్రజల దగ్గర నుండి దరఖాస్తులు తీసుకొని వాటి పరిశీలన పేరు తోటి రెండు, మూడు సంవత్సరాల పాటు కాలం గడుపుతూ వచ్చిన దరఖాస్తులలో కనీసం 10 శాతం కూడా ప్రజలకు లబ్ధి చేకూరడం లేదని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చినటువంటి వాగ్దానాలను అధికారంలోకి వచ్చిన పార్టీ కచ్చితంగా అమలు చేయాలన్నారు. అమలు చేయని పక్షంలో దరఖాస్తు దారులను సమీకరించి హామీల అమలుకై ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని అన్నారు. ఈ మహాసభల్లో రాష్ట్రంలోని ఆర్థిక సామాజిక అంశాలు కార్మిక కర్షక పేదలు మహిళలు ఉద్యోగస్తులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరించే భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా అనుసరిస్తున్న నయా ఉదారవాద ఆర్థిక విధానాలు పారిశ్రామికరంగాన్ని ,వ్యవసాయరంగాన్ని దివాలా తీయించాయని విద్య వైద్యం, ఉద్యోగం సామాన్యులకు అందని ద్రాక్షలా మారిందని అన్నారు. ఈ రాష్ట్ర మహాసభల్లో అనేక ప్రజా సమస్యలపై చర్చించి దిశా నిర్దేశం చేయడం జరుగుతుందని, 25న గొప్ప బహిరంగ సభ జరుగుతుందని అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చే యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ సిపిఎం మండల కమిటీ సభ్యులు బి సత్యం, పార్టీ సీనియర్ నాయకులు జి వెంకన్న, ఆంజనేయులు, సునీల్, బీరయ్య, నర్సింగ్ , రవి తదితరులు పాల్గొన్నారు.

## కపిల్ పరిశ్రమను తనిఖీ చేసిన పిసిబి అధికారులు





చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం శివారులోని కపిల్ పరిశ్రమను బుధవారం సాయంత్రం పిసిబి అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరిశ్రమ లోపలికి వెళ్లి, పరిశ్రమ మొత్తం పరిశీలించారు. వ్యర్థ రసాయనాలు పారబోసిన దాఖలాలు ఉన్నాయా అని పరిశీలించారు. ఈ సందర్భంగా పిసిబి అధికారి రామకృష్ణ మాట్లాడుతూ కపిల్ పరిశ్రమలో వ్యర్థాలు పారబోసిన వీడియోలు మాకు వచ్చాయని, ఆ వీడియోలు ఫోటోలను చూపుతూ ఫిర్యాదు చేశారన్నారు. ఆ ఫిర్యాదు మేరకే పరిశ్రమను తనిఖీ చేశామన్నారు. పరిశ్రమ ఉద్యోగులను ఈ విషయమై అడిగామని, అందుకు వారు గత కొన్ని నెలల క్రితం పరిశ్రమలో వ్యర్థాలు పారబోసిన మాట వాస్తవమేనని అంగీకరించారని తెలిపారు. కపిల్ పరిశ్రమ రసాయన పరిశ్రమ కాదని, వ్యర్థాలు విడుదల కావని, పరిశ్రమలో సల్ఫర్ నైట్రేట్, కార్బోహైడ్రేట్లు తయారవుతాయన్నారు. పరిశ్రమలో ఎలాంటి ఘన వ్యర్థాలు, వ్యర్థ రసాయనాలు వచ్చిన ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.

*** స్నానాలు, మూత విసర్జన చేసే నీటిలో శాంపిల్స్ తీయాలా..?**

కపిల్ పరిశ్రమలో వ్యర్థ రసాయనాలు పారబోస్తున్న వీడియో ఆధారంగా ఆ స్థలానికి వెళ్ళామన్నారు. కానీ వ్యర్థ రసాయనాలు పారబోసిన స్థలంలో పరిశ్రమలో పనిచేసే వారు అక్కడ స్నానాలు చేస్తారని, మూత్ర విసర్జన చేస్తారని తెలిసిందన్నారు. స్నానాలు, మూత విసర్జన చేసిన నీటిని మేము శాంపిల్స్ తీయాలా అంటూ పిసిబి అధికారులు వెళ్లిపోయారు.

## వడ్డెర సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తా

*** కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్**



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : ఉమా మహేశ్వర కాలనీ వడ్డెర సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నా సహాయ సహకారాలు అందిస్తానని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ అన్నారు. పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ను బుధవారం కొంపల్లి మున్సిపాలిటీ ఉమామహేశ్వర కాలనీ వడ్డెర సంఘం సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి తోడ్పాటునందించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కుల సంఘాలకు ప్రభుత్వ భూములను కేటాయించి ప్రత్యేక నిధులతో వారి అభివృద్ధికి కృషి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షులు ఎత్తరి మారయ్య, కొంపల్లి ఉమామహేశ్వర కాలనీ వడ్డెర సంఘం సభ్యులు వల్లెపు అంజయ్య, మంజల వెంకయ్య, వల్లెపు మహేష్, బోసు సుధాకర్, కే.స్వామి, ఎస్. వెంకటేష్, ఓ.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్‌పిఎస్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: ఎంఆర్‌పిఎస్ ముస్తాబాద్ మండల నూతన కార్యవర్గం బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలోని మాతృశ్రీ గార్డెన్‌లో మహాజన సోషలిస్ట్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు కానాపురం లక్ష్మణ్, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవునూర్ ప్రభాకర్ మాదిగ ఆధ్వర్యంలో ఈ కమిటీని ఎన్నుకున్నారు. ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షునిగా కొమ్మెట రాజు, ఉపాధ్యక్షులుగా జోగేపల్లి నాగరాజు, మాడూరి కిషన్, పల్లె దేవయ్య, ప్రధాన కార్యదర్శిగా మంద కిషన్, కార్యదర్శులు ప్రభాకర్, మూడపల్లి రాజు, మార్వాడి దేవరాజు, సంయుక్త కార్యదర్శులు దుర్గయ్య, రాజ మల్లయ్య, పల్లె కనకయ్య, కార్యవర్గ సభ్యులు దేవయ్య, పరశురాములు, చెంచు దేవయ్య, గౌరవ అధ్యక్షుడు చుంచు మల్లయ్య, గౌరవ సలహాదారు ముక్క మల్లయ్యలను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. నూతనంగా అధ్యక్షునిగా ఎన్నికైన రాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నెల 24న మందకృష్ణ మాదిగ జిల్లా



కేంద్రానికి వస్తున్న సందర్భంగా జిల్లాలోని డప్పు కళాకారుల ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి మండలం నుండి అధిక సంఖ్యలో తరలి వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

# మేడ్చల్ మెట్రో రైలును డబిల్ పూర్ వరకు విస్తరించాలి

* **మెట్రో రైల్ ఎం డి ఎన్వీఎస్ రెడ్డి కి వినతి**

మేడ్చల్, (ప్రజాస్ఫూర్తి ) : మేడ్చల్ మెట్రో రైలును డబిల్ పూర్ వరకు విస్తరించాలని కొంపల్లి ఐటీ ఎంట్రిన్యూర్స్ అసోసియేషన్ నార్త్ హైదరాబాద్ మెట్రో రైల్ సాధన సమితి ప్రెసిడెంట్, లాస్య ఇన్ఫోటెక్ ఎండీ డా. ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ అన్నారు. బుధవారం మెట్రో రైల్ ఎం డి ఎన్వీఎస్ రెడ్డి ని ఆయన తో పాటు బృందం మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మేడ్చల్ మెట్రో రైల్ మార్గం , స్టేషన్స్ కోసం కొన్ని ముఖ్యమైన సూచనలను సలహాలను విన్నవించారు. డబిల్ పూర్ , మేడ్చల్ ప్రభుత్వ స్థలాలు ఉన్నందున మెట్రో రైల్ డిపో ఏర్పాటుకు సానుకూలంగా ఉంటుందని డా. ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ బృందం అధికారులకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మెట్రో రైలు ఏర్పాటుకు రెండు సంవత్సరాల అలుపెరగని పోరాటం చేశామన్నారు. ఆన్ లైన్ లో ఇరవై ఒక్క వేల సంతకాల సేకరణ ఫలితంగా మేడ్చల్ ప్రాంత ప్రజలకు నూతన సంవత్సర కానుకగా మెట్రో రైల్ అనుమతి మంజూరు చేస్తూ డీపీఆర్ సిద్ధం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోరిక మేరకు నిర్ణయించడం తెలిసిందే అన్నారు. సూచనలను స్వీకరించిన తరువాత ఎన్వీఎస్ రెడ్డి డీపీఆర్ తయారు చేస్తున్న ఉన్నత అధికారులను వెంటనే వారి కార్యాలయానికి పిలిపించి నార్త్ హైదరాబాద్ మెట్రో రైల్ సాధన సమితి సూచించిన సలహాల గురించి చర్చించినట్లు తెలిపారు. ప్రజల సూచనలను పరిగణనలోకి తీసుకొని ఎండీ ఎన్వీఎస్ రెడ్డి చాలా సానుకూలంగా



స్పందించారని, వారి విలువైన సమయాన్ని మాకు కేటాయించారని, వెనువెంటనే ఉన్నతాధికారులతో సమావేశం ఏర్పాటు చేయడం చర్చించడం జరిగిందని సంతోషం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా,2022 ఫిబ్రవరి 20 తేదిన మెట్రో రైల్ ఫేజ్ 2 సర్వే జరిగిన కార్యక్రమంలో ఐటీ డిపార్ట్మెంట్ సీఆర్ఓ అమర్ నాథ్ రెడ్డి సహకారంతో తను మేడ్చల్ మెట్రో రైల్ కోసం వినతిపత్రం సమర్పించినట్లు ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డికి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాతూరి సుధాకర్ రెడ్డి ,కె .అవినాష్ చారి, నరేందర్ రజక, దొంతారా బోయిన సాయి కుమార్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బాలానగర్ డివిజన్ ముదిరాజ్ సంఘం నూతన కమిటీ నియామకం



కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి) : బాలానగర్ డివిజన్ ముదిరాజ్ సంఘం నూతన కమిటీ ని నియమించారు. తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్,కాసాని వీరేశ్ ఆదేశాల మేరకు బుధవారం బాలానగర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు సురేందర్ ముదిరాజ్ పాల్గొని నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పాల్గొని నూతన కమిటీ చే ప్రమాణ స్వీకారం చేయించి అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్ర మహిళ అధ్యక్షరాలు మేకల శారద, హైదరాబాద్ జిల్లా అధ్యక్షరాలు బి.మాలతి, నాంపల్లి అధ్యక్షులు ఆర్. సాయిలు, , బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ రవీందర్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గ ముదిరాజ్ సంఘం ఇంచార్జి అంబటి శ్రీనివాస్, ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, చిల్కురు హరిచందు,పంజా రాంచందర్,మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ లక్ష్మయ్య,మహంకాళి శివశంకర్, కుక్కల రమేష్, కుక్కల రాజు పటేల్, ఎడ్ల మోహన్ రెడ్డి , నూతన ముదిరాజ్ కమిటీ సభ్యులు, భారీ సంఖ్యలో ముదిరాజ్ కులస్థులు, యువకులు పాల్గొన్నారు.

## ఎంఆర్పిఎస్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: ఎంఆర్పిఎస్ ముస్తాబాద్ మండల నూతన కార్యవర్గం బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలోని మాతృశ్రీ గార్డెన్లో మహాజన సోషలిస్ట్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు కానాపురం లక్ష్మణ్, ఎంఆర్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవునూర్ ప్రభాకర్ మాదిగ ఆధ్వర్యంలో ఈ కమిటీని ఎన్నుకున్నారు. ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షునిగా కొమ్మెట రాజు, ఉపాధ్యక్షులుగా జోగేపల్లి నాగరాజు, మాడూరి కిషన్, పల్లె దేవయ్య, ప్రధాన కార్యదర్శిగా మంద కిషన్, కార్యదర్శులు ప్రభాకర్, మూడపల్లి రాజు, మార్వాడి దేవరాజు, సంయుక్త కార్యదర్శులు దుర్గయ్య, రాజ మల్లయ్య, పల్లె కనకయ్య, కార్యవర్గ సభ్యులు దేవయ్య, పరశురాములు, చెంచు దేవయ్య, గౌరవ అధ్యక్షుడు చుంచు మల్లయ్య, గౌరవ సలహాదారు ముక్క మల్లయ్యలను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. నూతనంగా అధ్యక్షునిగా ఎన్నికైన రాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నెల 24న మందకృష్ణ మాదిగ జిల్లా కేంద్రానికి వస్తున్న సందర్భంగా జిల్లాలోని డప్పు కళాకారుల ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి మండలం నుండి అధిక సంఖ్యలో తరలి వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపుల అభ్యున్నతికై కృషి చేస్తా

- **మున్నూరు కాపు యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మెంగని మనోహర్**



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: అన్ని రంగాల్లో మున్నూరు కాపుల అభ్యున్నతికై కృషి చేస్తానని మున్నూరు కాపు యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులైన మెంగని మనోహర్ అన్నారు. మున్నూరు కాపు యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మెంగని మనోహర్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య, మున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరి శంకర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు బుధవారం నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా మెంగని మనోహర్ మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో 18 శాతం ఉన్న మున్నూరు కాపులు అన్ని రంగాలలో ఎదిగేందుకు తన సాయశక్తుల పని చేస్తానని అన్నారు. తనను మున్నూరు కాపు యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య, మున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరి శంకర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మాసం రత్నాకర్, బిసి సంఘం జిల్లా అధ్యక్షుడు పోలాస నరేందర్, తదితరులు పాల్గొన్నారు.




## అర్హుల జాబితాలో పేర్లు నమోదికాని లబ్ధిదారులు ఆందోళన చెందొద్దు

* **గ్రామ సభలో అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే కూనంనేని**

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకొని అర్హుల జాబితాలో పేర్లు నమోదికాని లబ్ధిదారులు ఆందోళన చెందొద్దని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. నియోజకవర్గ పరిధిలో రెండోరోజు నిర్వహించిన వార్డు, గ్రామసభల్లో అయన పాల్గొని లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కూనంనేని అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజాపాల గ్రామసభల్లో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులపై సర్వే నిర్వహించిన అధికారులు అర్హుల జాబితాను ప్రకటించారని, పూర్తిస్థాయిలో జాబితాలో అర్హులను చేర్చకపోవడంతో ఆందోళనకు గురిఅవుతున్నారన్నారు. గ్రామసభల్లో కొత్తగా స్వీకరించిన దరఖాస్తులకు తక్షణమే సర్వే చేపట్టి పూర్తి స్థాయిలో జాబితాను సిద్ధం చేసి ప్రకటించాలని అధికారులకు సూచించారు. అర్హులైన ప్రతి పేద కుంటుంబాని ఇందిరమ్మ ఇండ్లు, తెల్ల రేషన్ కార్డులు, ఇతర సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. ప్రకటించిన అర్హుల జాబితాలో జగిరిన పొరపాట్లను సరిచేయాలని సూచించారు. ఏ ఒక్క అర్హుడికి అన్యాయం జరిగినా ఉపేక్షించేదిలేదని, వివాదాలు లేని జాబితాను సిద్ధంచేసి ప్రజల ముందుంచే భాద్యత అధికారయంత్రంగంపై ఉందన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, తహసీల్దార్ పుల్లయ్య, మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి, రెవిన్యూ, మున్సిపల్ శాఖ అధికారులు, కౌన్సిలర్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగ చేసుకోవాలి

* **అనిశెట్టిపల్లి గ్రామ సభలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**




ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు , ఇందిరమ్మ ఇండ్ల సంక్షేమ పథకాల అమలులో భాగంగా నిర్వహించు గ్రామసభలలో రెండవ రోజు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ లక్ష్మీదేవి పల్లి మండలం అనిశెట్టిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో పాల్గొన్నారు. గ్రామసభ తీరు, దరఖాస్తు ప్రక్రియను సమీక్షించారు.ఈ సందర్భంగా గ్రామ సభలో మండల ప్రత్యేక అధికారి, గ్రామపంచాయతీ సెక్రటరీ నాలుగు సంక్షేమ పథకాల అర్హుల జాబితాను సభకు చదివి వినిపించారు. అర్హుల జాబితాలో వచ్చిన అభ్యంతరాలను స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు గ్రామీణాభివృద్ధికి దోహదపడతాయి అన్నారు. ప్రజల సమస్యలు ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ఈ గ్రామ సభలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. అర్హులకు జాబితాలో పేరు రానివారు ఆందోళన చేయాల్సిన అవసరం లేదని గ్రామ సభలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కౌంటర్లలో దరఖాస్తులు సమర్పించాలని అన్నారు. గ్రామ సభల నిర్వహణ అర్హులను, అనర్హులను గుర్తించడానికి , అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించడానికి అని ఆయన తెలిపారు. దరఖాస్తుదారులు గ్రామ సభలలో కానీ ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజా పాలన సేవా కేంద్రాలలో సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పీవీ చలపతిరావు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు,గ్రామపంచాయతీ సెక్రటరీ , సంబంధిత అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తా

- **ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.**

ప్రజాస్ఫూర్తి, కాప్రా: ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని కుషాయిగూడ గ్రామంలో రూ.18 లక్షల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు స్థానిక కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డి జి ఎం సతీష్, ఏ ఈ సందీప్, కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి , ముఖ్య సలహా దారులు పండాల శివకుమార్ గౌడ్ , ప్రధాన కార్యదర్శి పనగట్ల చక్రపాణి గౌడ్, కోశాధికారి చిత్తుల కిషోర్ గౌడ్, సలహాదారులు కొడకండ్ల యాదయ్య, చిదం బాలనర్సింహా, ఉపాధ్యక్షులు పంజాల బాబు గౌడ్, చల్ల వెంకటేష్, బ్రహ్మ చారి, సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, బత్తుల శ్రీకాంత్ యాదవ్, యాపపురం



రవి, పండాల గణేష్ గౌడ్, ఎల్సిటి రాజు ముదిరాజ్, సారా అనిల్, క్యాత దినేష్, జనార్ధన్, జి. కృష్ణ కుమార్, బుడంపల్లి వెంకటేష్, చల్ల సూరి, లావణం శ్రీనివాస్, సాకేత్, శ్రవణ్, చిన్న తదితర అసోసియేషన్ సభ్యులు , ఇతర పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ విలువలను కాపాడుతున్న యూనియన్..

* **టీయూడబ్ల్యూజే ఐజేయు డైరీ ని ఆవిష్కరించిన ఎస్పీ రోహిత్ రాజ్..**



భద్రాద్రి కొత్తగూడెం, (ప్రజాస్ఫూర్తి) : జర్నలిస్టు విలువలను కాపాడుతున్న యూనియన్ గా టీయూడబ్ల్యూజే ఐజేయు మరింత ముందుకు సాగాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ అన్నారు. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయంలో టియుడబ్ల్యూజే ఐజేయు డైరీ ని ఆవిష్కరించారు. రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలపై టి యు డబ్ల్యూ జే ఐజేయు యూనియన్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. జర్నలిస్టు విలువలను కాపాడేందుకు మరింత చైతన్యవంతమైన కార్యక్రమాలను సామాజిక బాధ్యతగా నిర్వహిస్తున్న టియుడబ్ల్యూజే ఐజేయు బృందాన్ని అభినందించారు. జిల్లాలోని జర్నలిస్టులకు సంబంధించి లా అండ్ ఆర్డర్ సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకు వచ్చినట్లయితే వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీయూడబ్ల్యూజే ఐజేయు అధ్యక్షులు ఇమంది ఉదయ్ కుమార్, జాయింట్ సెక్రటరీ ఎర్ర ఈశ్వర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏర్పుల సుధాకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు బి శంకర్, దశరథ రజువా తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి నిత్యవసర వస్తువులు అందజేత



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన తరారి బాబు ఇటీవల మరణించగా, అతని కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న క్రాంతి యూత్ సభ్యులు 75 కిలోల బియ్యం, నిత్యవసర వస్తువులను బుధవారం అందజేశారు. ముందుగా మృతిని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివవాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చంగల్ బాల్ రాజు, జంగ బాలకిషన్, మెరుగు బాబు, కొప్పు దేవరాజ్, జంగ కృష్ణ, జంగా విజయ్, మ్యాకల నరేష్, జంగ పవన్, పాటి రాజు, చంగల్ మహేష్, జంగ వెంకటేష్, ఈసరి ఆంజనేయులు, మండల నరసింహులు తదితరులున్నారు.

## చైన్ స్నాచింగ్ కేసులో ఇద్దరు నిందుతులకు జైలు శిక్ష

ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: చైన్ స్నాచింగ్ కేసులో ఇద్దరు నిందుతులకు జైలు శిక్ష పడిదని ముస్తాబాద్ ఎస్ఐ గణేష్ తెలిపారు. వృద్ధురాలిని దారి అడుగుతు ఆమె మేడలోని బంగారు గొలుసు దొంగలించిన ఇద్దరికి సిరిసిల్ల ప్రథమశ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ 13 నెలల జైలు శిక్షతోపాటు రెండు వందల రూపాయల జరిమానా విధించినట్లు తెలిపారు. ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన బొప్ప మల్లవ్వ తన ఇంటి ముందు కూర్చొని ఉండగా, ద్విచక్రవాహనంపై వచ్చిన ఇద్దరు వ్యక్తులు మ్యాన శివ, కూరపాటి నరేష్‌లు రామలక్ష్మణపల్లెకు వెళ్ళే దారి అడుగుతూ, బొప్ప మల్లవ్వ మెడలోని బంగారు పుస్తెలతాడు తెంపుకొని పోయారని, దీంతో బొప్ప దేవరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ముస్తాబాద్ అప్పటి ఎస్ఐ శేఖర్ ఇద్దరు నిందుతులను రిమాండ్‌కి తరలించి, చార్జిషీట్ దాఖలు చేశారు. సిఎంఎస్ ఎస్ఐ రవీందర్ నాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ ఆడేపు దేవేందర్ ఏడుగురు సాక్షులను ప్రవేశపెట్టగా, పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెలుముల సందీప్ వాధించిన ఈ కేసు పూర్వపరాలు పరిశీలించిన న్యాయమూర్తి ప్రవీణ్ ఇద్దరు నిందుతులకు 13 నెలల జైలు శిక్ష, 200 రూపాయల జరిమాన విధించినట్లు వివరించారు.

# ఇండ్లు ఉన్నవారికి ఇందిరమ్మ ఇండ్లు..?

* ఇందిరమ్మ వార్డు సభలు.. ఎన్నికల జిమ్మికులేనా..!
* ఇందిరమ్మ ఇండ్ల అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలి.
* భూక్యా రమేష్ డిమాండ్.



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: స్థానిక 35 వ వార్డులో ప్రారంభమైన ఇందిరమ్మ ఇల్లు ప్రజలకు కేటాయింపుల అవకతవకలు జరిగాయని ఉన్నవారికి ఇల్లు వచ్చాయని లేనివారికి అర్హత ఉన్నవారికి ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని వెంటనే విచారణ జరిపి అర్హులైన వారికి కేటాయించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ అధికారులను డిమాండ్ చేశారు. కొత్తగూడెం పట్టణంలో 35 వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు తదితర సమస్యలపై స్పష్టమైన హామీ ఇవ్వాలని దరఖాస్తుదారులకు జాబుతారీతనంగా రసీదులు ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ డిమాండ్ చేశారు. పేద ప్రజలు అర్హులైన ప్రజలు దరఖాస్తు చేసుకున్న సంక్షేమ పథకాలు వారికి దక్కుతాయన్న ఆశతో వేయికళ్లతో ఎదురుచూస్తున్న ఇందిరమ్మ సభలో అర్హులైన పేదలకు నిరాశ మిగిలిందని అక్రమాలు చోటు చేసుకున్న నేపథ్యంలో విచారణ చేపట్టాలని భూక్యా రమేష్ ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇల్లు కేటాయింపులో పారదర్శకత లోపించిందని ,అర్హులైన వారికి కాకుండా అనర్హులకు కూడా ఇందిరమ ఇండ్లు మంజూరు అయ్యాయని ,అర్హత కలిగిన వారికి రేషన్ కార్డులు రాలేదని, రేషన్ కార్డులలో కుటుంబ సభ్యుల పేర్లు నమోదు కాలేదని, ఇందిరమ్మ ఇల్లు దరఖాస్తు చేసుకోవాలంటే రిజిస్ట్రేషన్ పట్టా ఉండాలని, పట్టా లేకుంటే ఇందిరమ్మ ఇండ్లు రాదని, అనేక సమస్యలు ప్రజలు ఎదుర్కొంటున్నారని వాటికి సరైన సమాధానం ఇవ్వలేక అధికారుల వద్ద స్పష్టత లేకపోవడం వల్ల ఇందిరమ్మ సభ అంతా గందరగోళంగా మారి స్పష్టత లోపించిందని భూక్య రమేష్ విమర్శించారు.

**స్పెషల్ ఆఫీసర్ రవీందర్ వివరణ.**

నిజమైన లబ్ధిదారుల పట్ల ఇందిరా మా ఇల్లు రాకపోతే వెంటనే విచారణ చేపడతామని రాని వారు కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని సిపిఎం నేతలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిపిఎం నాయకులు ఎన్ ఎస్ రాజు ,హరి, గిరి ప్రసాద్, బన్సీలాల్, సునీల్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయాలి

: బండారి



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: కొత్తగూడెం మున్సిపాలిటీ బుధవారం 35 వార్డులో వార్డు సభ సభకు స్థానిక కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. తదనంతరం అర్హులైన జాబితా రేషన్ కార్డులు , ఇందిరమ్మ ఇల్లు జాబితా వార్డ్ స్పెషల్ ఆఫీసర్ జాబితాను చదివి ప్రజలకు తెలియజేశారు. వార్డు కౌన్సిలర్ బండారి మాట్లాడుతూ ఇల్లు లేని పేదలకు ,రేషన్ కార్డు లేని వారికి మంజూరు చేసి సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని బండారి తెలిపారు. ప్రతి సంక్షేమ పథకం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పారదర్శకంగా ప్రభుత్వ ఎంపిక చేసి లబ్ధిదారులకు అందజేయాలని బండారి కోరారు.మొక్కుబడిగా కార్యక్రమాలు కాకుండా నిరంతరం చర్యలు చేపట్టి అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అరులైన అందరికీ వర్తింపజేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి, వార్డ్ స్పెషలాఫీసర్ రవీందర్, వార్డ్ ఆఫీసర్ హరికృష్ణ , సీనియర్ అసిస్టెంట్ డి వెంకటేశ్వర్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కడప నవీన్, రాకేష్, రజిత,రమాదేవి , సమైక్య అధ్యక్షురాలు మునిగ సుజాత ఆర్పి రాజలక్ష్మి రూప బండారి, సృజన అంగన్వా టీచర్లు జ్యోతి, సుభద్ర, షబానా, రజనీకాంత్, రాజు, తిరుపతి, మోహన్,జానీ, టోల్లు ,డింపుల్ , వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా బైరి నవీన్ గౌడ్ జన్మదిన వేడుకలు



ప్రజాస్ఫూర్తి, కాప్రా : కాప్రా డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకుడు, బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్టు ప్రతినిధి బైరి నవీన్ గౌడ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కాప్రా డివిజన్ మల్లారెడ్డి గార్డెన్ లో జరిగిన వేడుకల్లో పాల్గొన్న ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి నిరంతరం ప్రజా సేవలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ అధికారుల సంఘం వార్షిక క్యాలెండర్ ఆవిష్కరణ



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: జిల్లా పోలీస్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2025 సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు అధికారులు , సిబ్బంది సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తామన్నారు.వారి సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యానారాయణ, కార్యాలయ ఏవో మంజ్యా నాయక్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, హోమ్గార్డ్స్ ఆర్ఐ నరసింహారావు,పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు,ఉపధ్యాక్షుడు ఏశోబు,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.వెంకటేశ్వర్లు, జానీమియా తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విస్తృత పర్యటన



* పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారం , పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బుధవారం ఇల్లందులో విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా మంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం ఆర్ అండ్ బి రోడ్డు నుండి రాగబోయిన గూడెం వరకు 1.5 కిలోమీటర్ల బీటి రోడ్ రెండు కోట్ల ఆర్ నిధులతో చేపట్టనున్న పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం కోటి రూపాయలతో నిర్మించిన డిజిటల్ గ్రంథాలయాన్ని మంత్రి ప్రారంభించారు. తర్వాత నాలుగు కోట్ల రూపాయలతో చేపట్టనున్న బుగ్గ వాగు సుందరీకరణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఇల్లందు పట్టణంలోని 22వ వార్డు లో సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు మరియు మున్సిపల్ గెస్ట్ హౌస్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం పాకాల రోడ్డులో సెంట్రల్ లైటింగ్ మంత్రి ప్రారంభించారు. నూతనంగా నిర్మిస్తున్న స్విమ్మింగ్ పనులను ఆయన పరిశీలించారు. 23వ వార్డులో 1.31 కోట్లతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రనికి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఇల్లందు మున్సిపల్ చైర్మన్ డి .వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ జానీ , కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

## రేషన్ కార్డులు దరఖాస్తుల స్వీకరణలో స్పష్టత లేదు


* కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు



శేరిలింగంపల్లి , (ప్రజాస్ఫూర్తి) : రేషన్ కార్డులు దరఖాస్తుల స్వీకరణలో స్పష్టత లేని ప్రకటనలు చేస్తూ అధికారులు ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అన్నారు. కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు స్వీకరణ అని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించగా ఈ నేపథ్యంలో వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు బుధవారం వార్డ్ ఆఫీస్ కి వెళ్లి పరిశీలించగా అక్కడ ఏ అధికారి లేకపోవడంతో వారికి ఫోన్ చేసి మాట్లాడగా వారికి దరఖాస్తుల స్వీకరణకు ఎటువంటి సూచనలు ఇవ్వలేరని చెప్పారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పిఎసి చైర్మన్,శేరిలింగంపల్లి నియోజక వర్గం శాసనసభ్యులు అరికెపూడి గాంధీ వాణిజ్య మాధ్యమాల్లో కొత్త రేషన్ కార్డు దరఖాస్తులు ఈ నెల 21 నుండి 24 వరకు వారి వారి డివిజన్లోని వార్డ్ ఆఫీసులలో స్వీకరించబడునని ప్రకటించారు. క్షేత్ర స్థాయి ఆచరణకు ఎటువంటి సంబంధం లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని, ఇదేనా ప్రజా పాలన అని అన్నారు. ఈ నేపథ్యంలో పెద్ద ఎత్తున ప్రజలందరూ తమ తమ దరఖాస్తులు ఇవ్వడానికి వార్డ్ ఆఫీస్ కి చేరుకోగా అక్కడ అధికారులు మాత్రం తమకు దరఖాస్తులు స్వీకరించమని ఎలాంటి సూచనలు అందలేదని, ప్రజలను తిప్పి పంపిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పాలకులకు , అధికారులకు సమన్వయ లోపమా లేకపోతే ప్రజలను మభ్యపెట్టడానికి ప్రకటనలు చేస్తున్నారా అన్నారు. ఇప్పటికే ప్రజా పాలనలో ఇచ్చిన దరఖాస్తులు కూడా కేవలం 40 శాతం మాత్రమే ఎంట్రీలు అవడంతో ప్రజలు అధికారుల చుట్టూ తిరుగుతూ అయోమయంలో ఉండగా ఇప్పుడు అని అన్నారు.

## వైద్య అధికారులు సమయపాలన ఖచ్చితంగా పాటించాలి

* జిల్లా వైద్య , ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి. రఘునాథస్వామి



మేడ్చల్ ప్రతినిధి, జనవరి 22, (అక్షర గళం) : వైద్య అధికారులు సమయపాలన ఖచ్చితంగా పాటించాలని మేడ్చల్‌మల్కాజ్‌గిరి జిల్లా వైద్య , ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి. రఘునాథస్వామి ఆదేశించారు. జిల్లాలోని భగత్‌సింగ్ నగర్ (చెంగిచెర్ల)లోని బస్తీ దవాఖాన, మెడిపల్లిలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్, నారాపల్లిలోని ప్రైమరీ హెల్త్ సెంటర్‌లతో పాటు పలు ఆరోగ్య కేంద్రాలను బుధవారం ఆకస్మిక తనిఖీలు చేసి పరిశీలించారు. ఈ సందర్శనలో గర్భిణీ స్త్రీల పరీక్షలు, ప్రసవాలు, ల్యాబ్ సేవలు, రోగ నిర్ధారణ, ఫార్మసీ స్టాక్‌లు, టీకాలు , మందుల నిల్వలను సమీక్షించారు. అదనంగా, ఆపరేషన్ థియేటర్లు , లేబర్ రూమ్‌ల పనితనం అవసరాలను పరిశీలించారు.డాక్టర్ రఘునాథస్వామి మాట్లాడుతూ మందుల నిల్వలను పర్యవేక్షించి, జిల్లా డ్రగ్స్ స్టోర్ నుండి అవసరమైన మందులను సేకరించాల్సిందిగా ఆదేశించారు. తెలంగాణ రాష్ట ప్రభుత్వ తరఫున ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా అందించే అన్ని ప్రయోజనాలు ప్రజలకు చేరేలా చూడాలన్నారు. ఏదైనా నిర్లక్ష్యం కనబడితే సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## గతంలో దరఖాస్తు చేసుకోని వారు కంగారు పడవద్దు

* మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి



మేడ్చల్ ప్రతినిధి, (ప్రజాస్ఫూర్తి ) : గతంలో దరఖాస్తు చేసుకోని వారు కంగారు పడవద్దని, ఇప్పుడు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అందించే రైతు భరోసా, ఇందరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు అయిన సంక్షేమ పథకాల అమలు ప్రక్రియలో భాగంగా మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లాలోని మూడు చింతలపల్లి మండలంలో కోల్తూర్ గ్రామంలో బుధవారం నిర్వహించిన గ్రామ సభలో మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ. దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. గ్రామ, వార్డు సభలలో నోటీసు బోర్డులలో ఉంచిన జాబితాలను ఒకసారి చూసుకొని ఏవైన అభ్యంతరాలు ఉంటే గ్రామస్తులు, గ్రామ పెద్దలు అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మూడు చింతలపల్లి తహాసీల్దార్ నర్సింహా రెడ్డి, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు



## పైపులైను ఏర్పాటు కు అంతరాయం కలిగించిన వారిపై తగిన చర్యలు

* కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి) : పైపులైను ఏర్పాటు కు అంతరాయం కలిగించిన వారిపై తగిన చర్యలు తీసుకుని వచ్చే వర్షాకాలం లోపల పనులు పూర్తి చేయాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులకు సూచించారు. గోపాల్ నగర్ నుండి ముల్ల కత్వ వరకు ఏర్పాటు చేసే డ్రైనేజీ పైపులైను గోపాల్ నగర్ కాలనీ దగ్గర వచ్చేసరికి కొంతమంది ఫ్లాట్ యజమానులు మా స్థలము నుండి పైప్ లైన్స్ ఏర్పాటు చేయొద్దని అభ్యంతరం చేస్తున్నారని గోపాల్ నగర్ కాలనీ వాసులు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకెళ్ళారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే బుధవారం గోపాల్ నగర్ కాలనీకి వెళ్లి పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గోపాల్ నగర్ లేఅవుట్ గుండె వెళుతున్న రోడ్డు వాటర్ వర్క్స్ సంబంధించిందని, అంతేకాకుండా జిహెచ్ఎంసి లో 200 ఫీట్లు గా మాస్టర్ ప్లాన్ లో గుర్తించారన్నారు. ఇట్టి పనులకు ఎవరైనా అంతరాయం కల్పించినట్లయితే వారు వారి డాక్యుమెంట్లు టౌన్ ప్లానింగ్ వారు వారి డాక్యుమెంట్లు పరిశీలించి, కూకట్పల్లి ఎమ్మార్వో, మియాపూర్ ఎమ్మార్వో ని సంప్రదించి తగిన మార్కింగ్ ఇవ్వాలని అధికారులను కోరారు. పైప్ లైన్స్ నిర్మాణం పనులు ఆపినట్లైతే మియాపూర్ పీఎస్ లో కంప్లైంట్ చేయాలనీ సూచించారు. ఈ డ్రైనేజీ పైప్ లైన్లు వలన గోపాల్ నగర్ కాలనీ వారికి ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. అసోసియేషన్ వారందరూ కలిసి ఇట్టి పనులు పూర్తయ్యాలాగా అధికారులకి సహకరించాలని గోపాల్ నగర్ వాసులను యం.ఎల్.ఎ కోరారు. కూకట్ పల్లి ఎంఆర్ఓ మియాపూర్ ఎమ్మార్వో తో కలిసి సర్వే చేసి తగిన విధంగా జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ వారికి అందజేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రములో కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు. యం.ఆర్.ఓ స్వామి, జలమండలి జి.యం ప్రభాకర్, టౌన్ ప్లానింగ్ ఏ సి పి రమేష్, డి.ఈ శంకర్, నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు



## మాజీ మంత్రి కాకాణిపై కేసు నమోదు

- పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఫిర్యాదు

**ఏపీ బ్యూరో :** మాజీ మంత్రి, వైసీపీ నాయకుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై కేసు నమోదైంది. పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కోళ్లదిన్నెకు చెందిన ప్రసన్న కావలి ఒకటో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కాకాణిపై కేసు నమోదు చేశారు. ఇటీవల బోగోలు మండలం కోళ్లదిన్నెలో కాకాణి అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు ప్రసన్న తన ఫిర్యాదులో పేర్కొన్నారు.



## అమరావతి నిర్మాణానికి హడ్కో రూ. 11 వేల కోట్లు

- రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ

**ఏపీ బ్యూరో:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.11 వేల కోట్లు విడుదల చేసేందుకు హడ్కో నిర్ణయం తీసుకుందని ఏపీ పురపాలక శాఖ మంత్రి నారాయణ వెల్లడించారు. ముంబయిలో జరిగిన సమావేశంలో నిధుల విడుదలకు హడ్కో బోర్డు అనుమతి లభించిందని మంత్రి చెప్పారు. అమరావతి నిర్మాణం కోసం హడ్కో ద్వారా రూ. 11 వేల కోట్ల రుణం కోసం సంప్రదింపులు జరిపామని తెలిపారు. నిధుల విడుదలకు హడ్కో నిర్ణయం తీసుకోవడంతో రాజధాని పనులు వేగవంతం అవుతాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

## కనకదుర్గమ్మ గుడి ప్రధానార్చకుడు మృతి

**ఏపీ బ్యూరో :** విజయవాడ ఇంద్రకీలాద్రి దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు లంగంభొట్ల బద్రీనాథ్ బాబు బుధవారం తెల్లవారుజామున తన ఇంట్లోనే హార్ట్ ఎటాక్ తో తుది శ్వాస విడిచారు. బద్రీనాథ్ బాబు కొన్నేళ్ల పాటు ఆయన దుర్గ గుడి ప్రధాన అర్చకులుగా కొనసాగారు. ఆయన మృతి పట్ల పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. బద్రీనాథ్ బాబు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానం ప్రధాన అర్చకులు బద్రీనాథ్ బాబు అకాల మరణం తీరని లోటని అన్నారు. అమ్మవారి అలంకరణ, ఆచార వ్యవహారాల్లో అపారమైన అనుభవంతో బద్రీనాథ్ బాబు ఏళ్లుగా సేవలందించారని ఆనం కొనియాడారు.

# మధ్యతరగతి 'మ్యానిఫెస్టో' విడుదల చేసిన కేజ్రీవాల్

- కేంద్ర ప్రభుత్వానికి ఏడు డిమాండ్లు చేసిన ఆప్ అధినేత
- పన్ను రహిత ఆరోగ్య బీమా, ఢిల్లీ ప్రజలకు ఉచితంగా సమగ్ర ఆరోగ్య బీమా వరాలు
- మధ్యతరగతి ప్రజలకు అండగా ఉంటామని వెల్లడి
- కేంద్ర ప్రభుత్వం మధ్యతరగతి ప్రజల్ని పట్టించుకోవడం లేదని మండిపాటు



**నేషనల్ బ్యూరో :** దేశ రాజధాని ఢిల్లీలో ఫిబ్రవరి 5న అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా.. ఇంతలో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అధినేత అరవింద్ కేజ్రీవాల్ తన పార్టీ తరఫున 'మధ్యతరగతి మ్యానిఫెస్టో' ప్రకటించారు. ఈ మ్యానిఫెస్టోలో ఆయన ఢిల్లీలోని మధ్య తరగతి ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వానికి ఏడు ప్రధాన డిమాండ్లు చేశారు. ఇప్పటి వరకు వివిధ ప్రభుత్వాలు మధ్య తరగతిని విస్మరించాయని, వారిని ప్రభుత్వానికి ఉపయోగపడే ఒక ఏటీఎంగానే పరిగణించాయని కేజ్రీవాల్ విమర్శించారు. పలు రాజకీయ పార్టీలు మధ్యతరగతిని పన్ను చెల్లింపుదారులుగా మాత్రమే చూస్తున్నాయని, వారి సమస్యలను విస్మరించాయని కేజ్రీవాల్ పేర్కొన్నారు. మధ్యతరగతి ప్రజలకు మెరుగైన జీవితంతో పాటు సౌకర్యాలు పొందగలిగేలా వారి సమస్యలకు ప్రాధాన్యత ఇచ్చేందుకు ఆప్ తరఫున ఆయన ఈ మ్యానిఫెస్టోను రూపొందించారు.

పన్ను రహిత ఆరోగ్య బీమా, ఢిల్లీ పౌరులకు ఉచితంగా సమగ్ర ఆరోగ్య బీమాను అందించాలని, తద్వారా వైద్య చికిత్స కోసం ఎవరూ ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన అవసరం ఉండదని ఆప్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.సీనియర్ సిటిజన్లకు ఉచిత చికిత్స: సీనియర్ సిటిజన్లకు పూర్తిగా ఉచిత ఆరోగ్య సంరక్షణ సేవలు అందించాలని పార్టీ కేంద్రాన్ని డిమాండ్ చేసింది.విద్యా హక్కులో మెరుగుదల: ఢిల్లీలో విద్యా స్థాయిని మరింత మెరుగుపరచడానికి సహాయం అందించాలని ఆప్ కేంద్రానికి విజ్ఞప్తి చేసింది.ఉపాధి ఉద్యోగ భద్రత ఢిల్లీలో యువతకు ఉపాధి అవకాశాలు, ఉద్యోగ భద్రతను పెంచాలని పార్టీ డిమాండ్ చేసింది. సరళమైన పన్ను విధానం మధ్యతరగతి వారికి అదనపు పన్ను భారం నుండి ఉపశమనం కలిగించేలా పన్ను విధానాన్ని మరింత సరళంగా మార్చాలని పార్టీ డిమాండ్ చేసింది. ప్రాథమిక సౌకర్యాల మెరుగుదల: ఢిల్లీలో నీరు, విద్యుత్, రోడ్లు, పారిశుధ్యం వంటి ప్రాథమిక సౌకర్యాలను మెరుగుపరచడానికి కేంద్రం నుండి సహాయం కోరింది.

గృహనిర్మాణ పథకాలలో సహాయం: ఢిల్లీలోని పేదలు, మధ్యతరగతి వారికి అందుబాటు ధరలలో గృహనిర్మాణ పథకాలను అందించాలని ఆప్ విజ్ఞప్తి చేసింది. అరవింద్ కేజ్రీవాల్ మీడియాతో మాట్లాడుతూ 'మా పార్టీ ఢిల్లీ ప్రజలకు అండగా నిలిచింది. అయితే మధ్యతరగతి వారికి కేంద్ర ప్రభుత్వం నుండి ఎటువంటి ఉపశమనం లభించలేదు. దీనిని మార్చడానికి, ఢిల్లీలోని అన్ని తరగతుల గొంతును ప్రభుత్వానికి వినిపించడానికి కృషి చేస్తాం' అని పేర్కొన్నారు.



## ప్రజలు కష్టపడుతుంటే.. శీష్ మహల్ నిర్మించుకున్నారు


- ఆప్ అధినేత కేజ్రీవాల్ పై ప్రధాని మోదీ విమర్శలు
- ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని
- ఆప్ కు ఓటమి తప్పదని జోస్యం

**నేషనల్ బ్యూరో :** ఢిల్లీ ప్రజలు అనేక అవస్థలు పడుతుంటే ఇక్కడ అధికారంలో ఉన్న ఆప్ అధినేత మాత్రం అద్దాల మేడ (శీష్‌మహల్) నిర్మించుకున్నాడని ప్రధాని ఆరోపించారు. దేశ రాజధాని దిల్లీలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం సమీపిస్తుండగా.. బీజేపీ ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమ్ ఆద్మీ పార్టీపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.


దిల్లీలో ఆప్‌కు ఓటమి తప్పదు. అది తెలిసే రోజుకో హామీ ఇస్తోంది. ఆ పార్టీ గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైంది. దీనిపై అధికార పార్టీని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఆప్ మోసాలకు శీష్ మహల్ ఒక ఉదాహరణ. దిల్లీ ఎన్నికల్లో కార్యకర్తల వల్లే భాజపాకు విజయం దక్కుతుంది. ప్రతి పోలింగ్ కేంద్రంలో 50 శాతం ఓట్లు భాజపాకే పడేలా కార్యకర్తలు ప్రచారం నిర్వహించాలి అని ప్రధాని మోదీ సూచించారు. ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్దీ ఆప్, భాజపా మధ్య మాటల యుద్ధం జరుగుతోంది. దీంతో దిల్లీ రాజకీయా వాతావరణం వేడెక్కింది. దిల్లీ ప్రజలు అనేక సమస్యలతో బాధపడుతుంటే కేజ్రీవాల్ తన కోసం 'శీష్‌మహల్' (అద్దాల మేడ) నిర్మించుకున్నారని కొద్ది రోజులుగా భాజపా ఆరోపిస్తున్న విషయం తెలిసిందే.

## ఆటో డ్రైవర్ ను కలిసిన సైఫ్ అలీఖాన్

- తనను సకాలంలో ఆసుపత్రికి చేర్చినందుకు థాంక్స్ చెప్పిన సైఫ్
- ఆటో డ్రైవర్ భజన్ సింగ్ ఇలాగే సేవ చేయాలని సూచన



**నేషనల్ బ్యూరో :** బాలీవుడ్ హీరో సైఫ్ అలీఖాన్ పై దుండగుడు దాడి చేయగా.. లీలావతి ఆసుపత్రిలో చికిత్స తీసుకుని నిన్ననే డిశ్చార్జి అయ్యారు. కాగా బుధవారం తనను క్రిటికల్ సమయంలో కాపాడి ఆటోలో ఆసుపత్రికి తీసుకొచ్చిన ఆటో డ్రైవర్ భజన్ సింగ్ కు సైఫ్ థాంక్స్ చెప్పారు. స్వయంగా భజన్ సింగ్ ను కలిసిన సైఫ్ అలీఖాన్ ఇతరులకు కూడా ఇలాగే సాయం అందించాలని ఆటో డ్రైవర్ కు సూచించారు. కాగా సైఫ్ పై దాడి చేసిన నిందితుడిని పోలీసులు ఇంకా విచారిస్తున్నారు. సైఫ్ వెంట ఆయన తల్లి షర్మిలా ఠాగూర్ కూడా ఉన్నారు. ప్రజెంట్ ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



## ఏపీలో గ్రూప్ 1 మెయిన్స్ పరీక్ష తేదీల విడుదల

**ఏపీ బ్యూరో :** ఏపీలో గ్రూప్ 1 ఉద్యోగాల నియమాకం కోసం మెయిన్స్ పరీక్షల తేదీలను ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. మే 3 నుంచి 9వ తేదీ వరకు ఎగ్జామ్స్ నిర్వహించనున్నట్లు ఏపీపీఎస్సీ ఇన్‌చార్జి కార్యదర్శి నరసింహమూర్తి తెలిపారు. ప్రిలిమ్స్‌లో 4,496 మంది అభ్యర్థులు అర్హత సాధించగా వారిలో 1:50 చొప్పున అభ్యర్థులను మెయిన్స్‌కి ఎంపిక చేసింది. 2023 డిసెంబర్‌లో అప్పటి వైసీపీ ప్రభుత్వం 89 గ్రూప్ 1 ఉద్యోగాల నియామకానికి నోటిఫికేషన్ ఇచ్చింది. 2024 మార్చి 17న ప్రిలిమ్స్ ఎగ్జామ్‌స్‌ను నిర్వహించింది. వైసీపీ సర్కార్ ఎన్నికల సమయంలో హడావుడిగా ప్రిలిమ్స్ నిర్వహించడం వల్ల తాము తీవ్రంగా నష్టపోయామని, మెయిన్స్ పరీక్ష రాసేందుకు తగిన గడువును ఇవ్వాలని కమిషన్‌ను పలువురు అభ్యర్థులు విజ్ఞప్తి చేశారు . విశాఖపట్నం, విజయవాడ తిరుపతి, అమలాపురంలో మెయిన్స్ పరీక్షల కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. ఈ పరీక్షలను డిస్క్రిప్టివ్ టైప్‌లో నిర్వహించనున్నట్లు ఏపీపీఎస్సీ ఇన్‌చార్జి కార్యదర్శి ఐ. నరసింహమూర్తి తెలిపారు. మెయిన్స్ ప్రశ్నాపత్రాన్ని ట్యాబ్‌లలో పొందుపరచి ఇవ్వనున్నట్లు వెల్లడించారు.

## అందరి వాదనలు విన్నాకే ప్రభుత్వ అప్పీల్ పరిగణలోకి..

- వైద్యురాలి హత్యాచారం, హత్య కేసులో కోల్ కతా హైకోర్టు
- దోషికి మరణశిక్ష విధించాలని కోల్ కతా హైకోర్టుకు వెళ్లిన పశ్చిమ బెంగాల్ సర్కార్
- న్యాయస్థానాన్ని ఆశ్రయించే హక్కు తమకు మాత్రమే ఉందని సీబీఐ వాదన
- జీవిత ఖైదును ఉరిశిక్షగా మార్చాలని మమతా సర్కార్ అప్పీల్
- సియాల్దా కోర్టు తీర్పుపై అసంతృప్తి వ్యక్తం చేసిన సీఎం మమతా బెనర్జీ




**నేషనల్ బ్యూరో:** ఆర్జీకర్ ఘటన లో దోషి సంజయ్‌రాయ్‌కు మరణశిక్ష విధించాలంటూ బెంగాల్ సర్కారు మంగళవారం కలకత్తా హైకోర్టును ఆశ్రయించగా.. అందరి వాదనలు విన్న తర్వాతే ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీల్‌ను పరిగణలోకి తీసుకుంటామని న్యాయస్థానం తెలిపింది. దోషి సంజయ్ రాయ్, సీబీఐ, మృతురాలి కుటుంబ సభ్యుల వాదనలు విన్న తర్వాత ఆ పిటిషన్‌ను స్వీకరిస్తామని స్పష్టం చేసింది. ఈ కేసుపై సోమవారం విచారణ జరుపుతామని తెలిపింది. కాగా, ఈ కేసులో నిందితుడికి సియాల్దా కోర్టు విధించిన శిక్ష సరిపోదని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం హైకోర్టులో అప్పీల్ దాఖలు చేయడాన్ని సీబీఐ వ్యతిరేకించింది. కేసును విచారించిన సంస్థగా శిక్ష విషయంలో న్యాయస్థానాన్ని ఆశ్రయించే హక్కు తమకు మాత్రమే ఉందని.. ఇందులో జోక్యం చేసుకొనే అధికారం ప్రభుత్వానికి లేదని పేర్కొంది. గతఏడాది ఆగస్టు 9వ తేదీ రాత్రి ఆర్జీకర్ ఆసుపత్రిలో వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన కేసుపై ఇటీవల విచారణ జరిపిన కోల్‌కతాలోని సియాల్దా కోర్టు నిందితుడు సంజయ్‌రాయ్‌కు జీవితఖైదు విధించింది. అలాగే బాధిత కుటుంబానికి రూ.17 లక్షల పరిహారం చెల్లించాలని బెంగాల్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ ఘటన అరుదైన కేసు కేటగిరీలోకి రాదని వ్యాఖ్యానించింది. మరణశిక్ష విధించకపోవడానికి ఇదే కారణమని వివరించింది. దీనిపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందిస్తూ.. ఈ తీర్పుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. దోషికి మరణ శిక్ష విధించాలని డిమాండ్ చేస్తూ బెంగాల్ సర్కారు మంగళవారం కలకత్తా హైకోర్టును ఆశ్రయించింది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్

- సెన్సెక్స్ 566 పాయింట్లు, నిఫ్టీ 130 పాయింట్లు లాభం
- ఐటీ, ప్రైవేటు బ్యాంకు షేర్ల కొనుగోళ్ల మద్దతుతో ప్లస్ లోకి

**నేషనల్ బ్యూరో :** దేశీయ స్టాక్ మార్కెట్ షేర్లు లాభాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 566, నిఫ్టీ 130 పాయింట్లు చొప్పున లాభపడ్డాయి. ఐటీ, ప్రైవేటు బ్యాంక్ షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో రోజంతా ఓ మోస్తరు స్థాయిలో కదలాడిన సూచీలకు ఆఖర్లో కొనుగోళ్లు కలిసొచ్చాయి. దీంతో సెన్సెక్స్ 500 పాయింట్లకు పైగా లాభపడగా.. నిఫ్టీ 23,100 ఎగువన స్థిరపడింది.సెన్సెక్స్ ఉదయం 76,114.42 పాయింట్ల వద్ద క్రితం ముగింపు 75,838.36 లాభాల్లో ప్రారంభమైంది. ఉదయమంతా స్వల్ప లాభాలకే పరిమితమైన సూచీ.. ఓ దశలో స్వల్పంగా నష్టపోయింది. ఆఖరి గంటన్నరలో కొనుగోళ్ల ఉత్సాహంతో సెన్సెక్స్ 566.63 పాయింట్ల లాభంతో 76,404.99 వద్ద ముగిసింది. నిఫ్టీ 130.70 పాయింట్ల లాభంతో 23,155.35 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 25 పైసలు బలపడి 86.33 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో ఇన్ఫోసిస్, టీసీఎస్, టెక్ మహీంద్రా, సన్‌ఫార్మా, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. టాటా మోటార్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, యాక్సిస్ బ్యాంక్, ఎస్‌బీఐ, ఎన్టీపీసీ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 79.64 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 2771 డాలర్ల స్థాయికి చేరింది.




# మహా కుంభమేళా ఫొటోలు తీసిన ఇస్రో

- పెద్ద నగరాన్ని తలపిస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తున్న ప్రాంతం
- సోషల్ మీడియాలో పోస్టు చేసిన ఇస్రో
- అంతరిక్షం నుంచి ఈ నెల 10న తీసిన ఫొటోను విడుదల చేసిన భారత అంతరిక్ష కేంద్రం

**నేషనల్ బ్యూరో :** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళాకు భక్తులు ప్రపంచ నలుమూలల నుంచి తరలివస్తున్నారు. 45 రోజులపాటు సాగే ఈ మహాకుంభమేళాలో భాగంగా యూపీ సర్కార్ పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. భక్తుల కోసం ప్రత్యేక టెంట్లు వంటి నిర్మాణాలు చేపట్టింది. దీంతో మహాకుంభ్ మొత్తం ఓ పెద్ద నగరాన్ని తలపిస్తోంది. ఇందుకు సంబంధించి కొన్ని చిత్రాలను భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) తాజాగా విడుదల చేసింది. స్పేస్ సెంటర్ నుంచి కుంభమేళా ఏరియాను ఉపగ్రహాలు తీసిన ఫొటోలను సోషల్ మీడియాలో పోస్టు చేసింది. మహా కుంభ మేళాకు సంబంధించిన ఏర్పాట్లు చేయకముందు, చేసిన తర్వాత తీసిన ఫొటోలను షేర్ చేసింది ఇస్రో. ఆ ఫొటోల్లో గతేడాది ఏప్రిల్‌లో మహాకుంభ్ ప్రాంతం మొత్తం నిర్మానుష్యంగా కనిపించింది. ఇక డిసెంబర్ 22 నాటికి నిర్మాణాలు వెలిశాయి. ఈ నెల 10న తీసిన ఫొటోల్లో ఓ పెద్ద నగరాన్ని తలపించేలా మహాకుంభ్ ప్రాంతం దర్శనమిచ్చింది. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.


సంక్రాంతి రోజున ప్రారంభమైన (జనవరి 13) మహా కుంభమేళా ఫిబ్రవరి 26వ తేదీన మహాశివరాత్రితో ముగుస్తుంది. 45 రోజులపాటు సాగనున్న ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి హాజరయ్యే భక్తుల సంఖ్య 50 కోట్లు దాటుతుందని యూపీ సర్కార్ అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో కోట్లాది మందికి తగిన రీతిలో ఏర్పాటు చేసింది యూపీ ప్రభుత్వం. సుమారు లక్షా 60 వేల టెంట్లను ఏర్పాటు చేశారు. లక్షా 50 వేల టెయిలెట్లను నిర్మించారు. దాదాపు 15వేల మంది శానిటేసన్ వర్కర్లు పనిచేయనున్నారు. 1250 కిలోమీటర్ల దూరం పైప్‌లైన్ వేశారు. 67 వేల ఎల్ఈడీ లైట్లు, రెండు వేల సోలార్ లైట్లు, మూడు లక్షల వృక్షాలను ఏర్పాటు చేశారు.



## మహా కుంభమేళాలో సుధామూర్తి

### ప్రయాగ్ రాజ్ లో పుణ్యస్నానం ఆచరించిన ఎంపీ

- స్థానిక ఇస్కాన్ క్యాంపు సందర్శన
- ఇస్కాన్ టెంపుల్ లో ప్రసాదం వడ్డించిన సుధామూర్తి



**నేషనల్ బ్యూరో:** ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళా ను రాజ్యసభ ఎంపీ సుధామూర్తి సందర్శించారు. మూడు రోజుల పర్యటన నిమిత్తం సోమవారం ప్రయాగ్‌రాజ్ చేరుకున్న ఆమె.. పవిత్ర త్రివేణి సంగమంలో పుణ్యస్నానం ఆచరించారు. బుధవారం స్థానిక ఇస్కాన్ క్యాంప్‌ను సందర్శించి భక్తులకు స్వయంగా మహా ప్రసాదాన్ని వడ్డించారు.తొలుత ఇస్కాన్ కిచెన్‌కు వెళ్లిన ఎంపీ అక్కడి వాలంటీర్లతో కొంతసేపు ముచ్చటించారు. మెషిన్లతో భోజన తయారీని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కౌంటర్ వద్ద నిలబడి కుంభమేళాకు వచ్చిన భక్తులకు చపాతీ, భోజనం వడ్డించారు. ఈ మహా కుంభమేళా ను ఆమె 'తీర్థరాజ్'గా అభివర్ణించారు. తన పూర్వీకులకు తర్పణం వదిలేందుకు ఇక్కడకు వచ్చానని చెప్పారు.

# విటమిన్ 'డి' లోపం.. ఇవే అనారోగ్య సమస్యలు





మనిషి శరీరానికి విటమిన్ విటమిన్ 'డి' చాలా అవసరం. ఇది లోపించడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. శారీరక సమస్యలు, మానసిక సమస్యలు కూడా వస్తాయని వైద్యనిపుణులు చెబుతున్నారు. విటమిన్ లోపం వల్ల డిప్రెషన్ కు లోనవుతారని దాని నుంచి బయటపడేందుకు కొన్ని జాగ్రత్తలు పాటించాలని చెబుతున్నారు.

డిప్రెషన్ అనేది ఒక సాధారణ సమస్య. దీనికి చాలా కారణాలు ఉండొచ్చు. విటమిన్ డిని సన్‌షైన్ విటమిన్ అని కూడా పిలుస్తారు, ఇది మన శరీరంలో అనేక ముఖ్యమైన విధులను నిర్వహిస్తుంది. ఇది ఎముకలను దృఢంగా ఉంచుతుంది. రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది. మానసిక స్థితిని నియంత్రిస్తుంది. కాబట్టి శరీరానికి చాలా ముఖ్యమైనదిగా పరిగణిస్తారు.

ఎండలో తక్కువ సమయం గడపడం వల్ల విటమిన్ డి లోపం ఏర్పడుతుంది. శరీరంలో ఎముకలు బలహీనపడటం, జుట్టు రాలడం మొదలైన అనేక సమస్యలు వస్తాయి. దీంతో పాటు డిప్రెషన్ కు లోనవుతారు.

విటమిన్ డి మెదడులో సెరోటోనిన్ స్థాయిలను పెంచడానికి సహాయపడుతుంది, ఇది మానసిక స్థితిని నియంత్రించే న్యూరోట్రాన్స్మిటర్. విటమిన్ డి స్థాయిలు తక్కువగా ఉన్నప్పుడు, సెరోటోనిన్ స్థాయిలు కూడా తగ్గుతాయి. తద్వారా డిప్రెషన్ వస్తుంది. విటమిన్ డి లోపం ఆందోళన, బైపోలార్ డిజార్డర్ , ఇతర మానసిక ఆరోగ్య సమస్యలతో కూడా ముడిపడి ఉంటుంది.

కాబట్టి రోజు కనీసం ఒక గంట పాటు ఎండలో తిరగాలని, సూర్య కిరణాలు తాకేలా చూసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ప్రకృతి సిద్ధంగా దొరికే డి విటమిన్ ను కూడా ఆస్వాదించలేకపోతున్నారని ఇది చాలా ప్రమాదకరమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.






# నూడుల్స్ తింటున్నారా.. అయితే జాగ్రత్త

ఇన్‌స్టంట్ నూడుల్స్‌లో ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు తక్కువగా ఉంటాయి. సోడియం ఎక్కువగా ఉంటుంది. ఇది రక్తపోటు పెంచడమే కాకుండా గుండె సంబంధిత వ్యాధులకు కారణమవుతుంటాయి. ఈ ఇన్ స్టంట్ న్యూడుల్ అధిక కొవ్వు ఉత్పత్తి అవుతుంది. దీని వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. అయితే కొన్ని నూడల్స్ బ్రాండ్ లలో ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపేవి ఉంటాయి. ముఖ్యంగా దీనివల్ల రక్తంలో చక్కెర పెరుగుదల ప్రారంభం అవుతుంది. అధిక బరువు సమస్యలు తలెత్తవచ్చు. పోషక విలువలు అందకుండా పోతాయి.

విటమిన్స్ , మినరల్స్, ఫైబర్ లోపం తలెత్తి, శరీరం బలహీనంగా మారిపోతుంటుంది. అందుకే నూడుల్స్ ను ఎక్కువగా కాకుండా తక్కువ తినాలని పిల్లలకు దూరంగా ఉంచాలని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.



# కాలేయ వ్యాధి లక్షణాలు ఇవే..

మానవ శరీరంలో కాలేయం ఆరోగ్యం చాలా ముఖ్యం. మన జీవనశైలిలో కాలేయం ఆరోగ్యంగా ఉంటే చాలా వరకు ఇబ్బందులు తలెత్తవు. కాలేయం ఆరోగ్యం కోసం సిగరెట్, మద్యానికి దూరంగా ఉండాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అధిక కొవ్వు, చక్కెర, ప్రాసెస్డ్ ఫుడ్స్ తినడం వల్ల కాలేయం దెబ్బతింటుంది. వీటికి ఎక్కువగా దూరంగా ఉండాలని చెబుతున్నారు.

హెపటైటిస్ ఏబీసీడీఈ లాంటి వైరస్ ల వల్ల కాలేయం చెడిపోతుంది. నాన్‌ఆల్కహలిక్ ఫ్యాటీ లివర్ ఆల్కహలిక్ ఫ్యాటీ లివర్ కాలేయం లో కొవ్వు మోతాదుపెరిగి దాని పనితీరు క్షీణిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయి అధికంగా ఉండడం వలన కాలేయం మీద ఒత్తిడి పెరుగుతుంది, దీని ఫలితంగా కాలేయం దెబ్బతింటుంది. కొంత మందికి కాలేయ వ్యాధులు వారసత్వం కింద వస్తుంటాయి. కాలేయం పై రసాయనాలు, మందులు ఎక్కువగా ప్రభావితం చేస్తాయి. అధిక బరువుతో కూడా కొన్ని సార్లు లివర్ డ్యామేజీకి కారణం అవతుంటుంది.

కాలేయ వ్యాధికి కారణమయ్యే లక్షణాలు ఇలా ఉంటాయి. దురద చర్మం, వికారం లేదా వాంతులు, మలం రంగులో మార్పు, కడుపు నొప్పి, వాపు, మూత్రం రంగులో మార్పు, చర్మం, కళ్ళు పసుపు రంగులోకి మారడం లాంటి లక్షణాలు కనిపిస్తుంటాయి



# జపానీయులను ఆకట్టుకోలేకపోయిన ‘కల్కి 2898 ఏడీ’




విదేశాల నుంచి హైదరాబాద్ కి వచ్చి ప్రభాస్ కి బర్త్ డే విషెస్ చెబుతు న్నారంటే? డార్లింగ్ ని జపాన్ ఆడియన్స్ ఎంతగా ఆదరిస్తున్నారో? అక్కడ అర్ధం పడుతుంది. బాహుబలి సినిమాతో ప్రభాస్ అంతర్జాతీయ మార్కెట్ ప్రారం భమైన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి డార్లింగ్ నటించిన సినిమాలు చైనా, జపాన్ లో తప్పక రిలీజ్ అవుతు న్నాయి. తాజాగా ఇటీవలే కల్కి 2898 కూడా రిలీజ్ అయింది. జనవరి 3న ఈ చిత్రం జపాన్‌లో భారీ స్థాయిలో విడుదలైంది. నీ ఫలితం మాత్రం ఆశాజనకంగా కనిపించలేదు. ఈ సినిమా ప్రీమియర్ కు ప్రభాస్ హాజరు కాలేకపోయినప్పటికీ దర్శకుడు నాగ్ అశ్విన్ సినిమా ప్రమోషన్ కోసం హాజరయ్యారు. కానీ కల్కి 2898 జపాన్ ఆడియన్స్ కి మాత్రం కనెక్ట్ అవ్వలేదు. కల్కిని జపాన్ లో రిలీజ్ చేయడానికి ఓ ప్రత్యేక కారణం ఉంది. ఇది ఒక ఫాంటసీ ఫిక్షన్ చిత్రంగా భావించి జపనీస్ ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని మేకర్స్ బలంగా నమ్మారు. కానీ ఫలితం మాత్రం ఆశించిన స్థాయిలో రాలేదు. కల్కి 2898 విడుదల రోజున 8.5 మిలియన్ యెన్‌లను (సుమారు ₹45 లక్షలు) రాబట్టింది. ఆ తర్వాత వెంటనే వసూళ్లు డౌన్ అయ్యాయి. మొదటి వారంలో, సినిమా వసూళ్లు 1 నుండి 2 కోట్ల యెన్‌ల మధ్య నిలిచిపోయింది. ట్రేడ్ వర్గాల అంచనా ప్రకారం థియేట్రికల్ రన్‌ను ఊహించిన దానికంటే చాలా త్వరగా ముగించాల్సి ఉంటుందని భావిస్తోంది. అయితే ఇందుకు కొన్ని కారణాలు తెరపైకి వస్తున్నాయి. `కల్కి`లోని అశ్వత్థామ, కర్ణుడు , శ్రీకృష్ణుడి పాత్రలు భారతీయ పురాణాలలో ఎంతో గొప్పగా..లోతుగా చెప్పబడ్డాయి. ఇది జపాన్ ఆడియన్స్ కు అర్థం కాని కథగా మారింది. ఏ పాత్ర తీరు ఏంటో అర్థం కాని పరిస్థితి జపాన్ ఆడియన్స్ కి ఎదురైంది.

## అందుకే జయలలిత బయోపిక్ చేయలేదు నిత్యామీనన్



నిత్యామీనన్ కథానాయికగా ప్రియదర్శిని అనే యువ దర్శకురాలు జయలలిత బయోపిక్ చేస్తున్నట్లు 2019లో ప్రకటించారు. ‘ది ఐరన్ లేడీ’ అంటూ టైటిల్ పోస్టర్ కూడా విడుదల చేశారు. ఈ సినిమా గురించి తాజాగా నిత్యామీనన్ స్పందించారు. సినిమా ప్రకటించి సుమారు ఐదేళ్లు దాటుతున్నా ఎటువంటి అప్‌డేట్ లేకపోవడంపై ఆమె మాట్లాడారు. జయలలిత బయోపిక్ చేయాలని మేము ఎంతగానో ఆశపడ్డాం. చర్చలు కూడా జరిగాయి. మా సినిమా ప్రకటించిన తర్వాత అదే కథతో ‘తలైవి’ అనే చిత్రం వచ్చింది. మళ్లీ సినిమా చేస్తే రిపీట్ అవుతుందనిపించింది. మా నాన్న మాత్రం.. తప్పకుండా ఆ సినిమాలో యాక్ట్ చేయమని కోరారు. కొంతకాలానికి ‘క్వీన్’ పేరిట ఒక వెబ్ సిరీస్ కూడా వచ్చింది. అలా, ఒకే కథపై రెండు ప్రాజెక్టులు విడుదలయ్యాక.. మేము సినిమా చేస్తే రిపీట్ చేసినట్లు అవుతుందని భావించా. అందుకే ఆ సినిమా పక్కన పెట్టేశా'' అని చెప్పారు.

ఇండస్ట్రీలో రాణించడంపై ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. ‘నాకు సినీరంగం అంటే ఇష్టం లేదు. ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా జీవితాన్ని ఆస్వాదించాలనేది నా కోరిక. అవకాశం వస్తే వేరే రంగానికి వెళ్లాలని కూడా ప్రయత్నించా. కానీ, జాతీయ అవార్డు నా ఆలోచనల్ని తిప్పికొట్టింది. ఉత్తమ నటిగా నాకు దక్కిన ఈ పురస్కారం నేనేంటో నిరూపించి.. నా జీవితానికి ఓ మార్గాన్ని చూపించింది’ అని ఆమె అన్నారు. నిత్యామీనన్ నటించిన తాజా చిత్రం ‘కాదలిక్క నెరమిల్లై’. జయంరవి ప్రధాన పాత్రలో నటించారు. జనవరి 14న విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మిశ్రమ స్పందనలు సొంతం చేసుకుంది. ప్రస్తుతం ఆమె ‘ఇడ్లీ కడై’ కోసం వర్క్ చేస్తున్నారు. ధనుష్ స్వీయ దర్శకత్వంలో ఇది సిద్ధమవుతోంది.





## ‘మాటే వినదుగా’ లవ్ సాంగే కాదు : లిరిసిస్ట్ కృష్ణకాంత్

లిరిసిస్ట్ కృష్ణకాంత్ ‘అందాల రాక్షసి’ లో ‘వెన్నంటే ఉంటున్నా’ అనే పాటతో పాపులర్ అయిన విషయం అందరికీ తెలిసిందే. ఆ తర్వాత ‘కృష్ణగాడి వీర ప్రేమ గాథ’ ‘పడి పడి లేచె మనసు’ ‘సీతా రామం’ లాంటి హిట్ సినిమాలకి పాటలు రాశాడు. ఇతను రాసిన హిట్ సాంగ్స్ లో ‘మాటే వినదుగా’ పాటను లవ్ సాంగ్ కోసం రాయలేదంటా.. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆ పాట గురించి అతను షాకింగ్ విషయాన్ని బయటపెట్టాడు.మీరు ఇప్పటివరకు ఫాస్ట్ గా రాసిన సాంగ్ ఏంటి? ఏ డైరెక్టర్ కి ఫాస్ట్ గా పాట రాసి ఇవ్వగలిగారు? అంటూ.. యాంకర్ ప్రశ్నించగా.. అందుకు కెకె.. దర్శకుడు రాహుల్ కి మాటే వినదుగా అనే పాటని గంటలో రాసి ఇచ్చాను. వాస్తవానికి అది కార్ గురించి రాసిన పాట. కానీ అది అందరికీ లవ్ సాంగ్ అనిపిస్తుంది. ‘ఆ వైపర్ తుడిచే కారే కన్నీరే’ అనే లిరిక్ ఉంటే.. అందరూ వైఖరి తుడిచే కారే కన్నీరే అని అనుకున్నారు.

ఆ కార్లో ఓ స్పిరిట్ ఉంటుంది. అది హీరో అండ్ కార్ కి మధ్య వచ్చే లవ్ సాంగ్. అయితే అందరూ అది హీరోయిన్ తో లవ్ సాంగ్ అనుకున్నారు. ఆ కార్.. హీరో మాట వినదు. లిరిక్స్ అలా ఉంటాయి అంటూ క్లారిటీ ఇచ్చాడు. నిజంగా మాటే వినదుగా అనేది లవ్ సాంగ్ మాదిరి అనిపిస్తుంది. కానీ అది సింగర్ సిద్ శ్రీరామ్ పాడిన విధానం, దర్శకుడు పిక్చరైజ్ చేసిన విధానం.. అన్ని లవ్ సాంగ్ ఫీలింగ్ ఇచ్చాయి.

## వీల్ చైర్ లో కనిపించిన రష్మిక..

స్టార్ హీరోయిన్ రష్మిక ఇటీవల జిమ్‌లో వర్కౌట్లు చేస్తుండగా ఆమె కాలికి గాయమైంది. తాజాగా ఆమె హైదరాబాద్ విమానాశ్రయంలో ఆమె వీల్ చైర్ లో కనిపించారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. తన హిందీ చిత్రం ప్రచారంలో పాల్గొనడం కోసం ముంబయి బయల్దేరినట్లు తెలుస్తోంది. కారులో ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న రష్మిక తన టీమ్ సాయంతో వీల్‌చైర్‌లో విమానాశ్రయం లోపలికి వెళ్లారు.

ఈ వీడియో చూసిన అభిమానులు ఆమె త్వరగా కోలుకోవాలంటూ కామెంట్స్ పెడుతున్నారు. తనకు గాయమైనట్లు తెలుపుతూ ఇటీవల రష్మిక ఓ పోస్ట్ పెట్టారు. ‘పూర్తిగా ఎప్పుడు కోలుకుంటానో ఆ భగవంతుడికే తెలియాలి. త్వరగా కోలుకుని ‘సికందర్’, ‘థామ’, ‘కుబేర’ సెట్స్‌లో పాల్గొనాలని ఆశిస్తున్నా. ఈ ఆలస్యాన్ని క్షమించాలని ఆయా చిత్రాల దర్శకులను కోరుతున్నా. నా కాలు ఏమాత్రం సెట్ అయినా వెంటనే షూట్‌లో భాగం అవుతా అని దానిలో తెలిపారు.

ప్రస్తుతం రష్మిక ‘ఛావా’ తో బిజీగా ఉన్నారు. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. విక్కీ కౌశల్ హీరోగా లక్ష్మణ్ ఉటేకర్ తెరకెక్కించిన హిస్టారికల్ యాక్షన్ ఫిల్మ్ ఇది. తెలుగులో ‘కుబేర’, ‘ది గర్ల్‌ఫ్రెండ్’, ‘రెయిన్ బో’ చిత్రాలతో అలరించనున్నారు.



Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.